సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం


తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం, 17 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 138
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM

## సుప్రీం జడ్జి జస్టిస్ బేలా త్రివేది పదవీవిరమణ

### ఎలాంటి ఫేర్‌వెల్ లేకుండా సాదాసీదాగా ముగిసిన ప్రస్థానం

న్యూఢిల్లీ,మే16(సాక్ష్యం): సుప్రీంకోర్టులో జడ్జిగా విధులు నిర్వర్తించిన జస్టిస్ బేలా ఎం త్రివేది శుక్రవారం పదవీవిరమణ చేశారు. సుప్రీంకోర్టులో ఆమె మూడున్నర ఏళ్ల పాటు జడ్జిగా విధులు నిర్వర్తించారు. సుప్రీంకోర్టులో జడ్జిగా చేసిన 11వ మహిళగా ఆమె కీర్తికెక్కారు. 1995 జూలైలో గుజరాత్‌లోని ట్రయల్ కోర్టు నుంచి ఆమె జర్నీ

మిగతా 2 లో..



## ముగిసిన కాళేశ్వరం కమిషన్ విచారణ

### ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు కసరత్తు

హైదరాబాద్,మే16(సాక్ష్యం): కాళేశ్వరంపై విచారణ చేస్తున్న కమిషన్ తన విచారణ పక్రియను పూర్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి అందించాల్సిన నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటికే సిద్ధం చేస్తున్నారు. నివేదికకు తుది మెరుగులు దిద్ది ఈనెల మూడో వారంలో రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించనుంది.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల

మిగతా 2 లో..

# వానాకాలం సాగుకు సన్నద్ధం కండి

### విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండాలి

- నకిలీ విత్తనాలవిక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- వ్యవసాయశాఖ అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- శాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష



హైదరాబాద్,మే16(సాక్ష్యం): వానాకాలం పంటల సాగుకు వ్యవసాయ శాఖ సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడే విత్తనాలు, ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. నకిలీ విత్తనాలు, రైతులను మోసం చేసే కంపెనీలు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు గారితో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వానాకాలం పంటల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కల్తీ, నకిలీ విత్తనాల దందాను అరికట్టేందుకు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ, పోలీస్ విభాగం సంయుక్తంగా టాస్క్ ఫోర్స్

మిగతా 2 లో..



## ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్

- స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి
- రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్
- వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్
- డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి లక్ష్యం
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ స్పష్టీకరణ

హైదరాబాద్,మే16(సాక్ష్యం): వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా

మిగతా 2 లో..



## పిల్లల మర్రి ప్రకృతి రమణీయతతో తన్మయమైన ప్రపంచ సుందరీమణులు

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 16: హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీలకు వివిధ దేశాల నుండి వచ్చిన సుందరీమణులు శుక్రవారం సాయంత్రం మహబూబ్ నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రి పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. సుందరీమణులుకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్ పి.డి.జానకి లు ఘనంగా స్వాగతం పలికారు. 16 వ శతాబ్దం కు చెందిన శ్రీ రాజ రాజేశ్వర దేవాలయం సందర్శించారు.ఫోటో లు దిగారు.పురావస్తు ప్రదర్శన శాల ను సందర్శించారు.అక్కడ చారిత్రాత్మక శిల్పాలు, ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించిన పురాతన కళాఖండాలు,

మిగతా 2 లో..

## యూపీఎస్సీ జాబ్ క్యాలండర్ విడుదల

### పరీక్షల తేదీలు, నోటిఫికేషన్ ఖరారు

న్యూఢిల్లీ,మే16(సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వంలోని పలు విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి యేటా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి వివిధ

మిగతా 2 లో..



## ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

### అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం

- ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం
- మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక
- భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి

భుజ్,మే16(సాక్ష్యం): దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆపరేషన్ సిందూర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చూసిందంతా ఓ ట్రైలర్ మాత్రమేనని అన్నారు. శుక్రవారం భుజ్ ఏయిర్‌బేస్‌లో రాజ్‌నాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ అధికారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ.. ' ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఇప్పటి వరకు చూసిందంతా ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినపుడు ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం. పాకిస్తాన్‌ను ఇప్పుడు ప్రొబేషన్ పీరియడ్‌లో పెట్టాము. పాక్ తన బుద్ధి మార్చుకుంటే పర్లేదు. లేకపోతే కఠినమైన శిక్షలు వేస్తాం' అని అన్నారు. ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మిగతా 3 లో..

## మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు

- తెలంగాణలో కాంగ్రెస్ కమిషన్ సర్కార్
- ఎక్స్ వేదికగా పోస్ట్‌చేసిన కేటీఆర్
- తన వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేస్తున్నారన్న సురేఖ



హైదరాబాద్,మే16(సాక్ష్యం): వరంగల్‌లో గురువారం మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. మంత్రులు డబ్బులు తీసిన తర్వాతే ఫైళ్లపై సంతకాలు పెడతారని ఆమె చెప్పిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా శుక్రవారం స్పందించారు. కొండా సురేఖ మాట్లాడిన కొన్ని నిజాలకు అభినందనలు అని, తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ కమిషన్ సర్కార్ నడుస్తోందని విమర్శించారు. 30 శాతం కమిషన్ లేకుండా ఫైళ్లపై మంత్రులు సంతకాలు పెట్టరని వారి

మిగతా 2 లో..

## హరీష్ రావు నివాసానికి కేటీఆర్

### దాదాపు రెండు గంటల పాటు సమావేశం

హైదరాబాద్,మే16(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా, మాజీ మంత్రి, సిద్ధిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు నివాసానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు- హరీష్ రావుతో సమావేశం అయినట్లు- తెలుస్తుంది. తాజా రాజకీయలపై ప్రధానంగా చర్చించినట్లు

మిగతా 3 లో..



## ఇస్రో మరో ముందడుగు..

### 18న నింగిలోకి పీఎస్ఎల్వీసి 61 రాకెట్

### దేశ భద్రత లక్ష్యంగా ఇస్రో 101వ రాకెట్ ప్రయోగం

న్యూఢిల్లీ,మే16(సాక్ష్యం): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో భారతదేశ భద్రతే లక్ష్యంగా మరో అడుగు ముందుకు వేసి ఈనెల 18న ఉదయం 5.59 ని,, లకు శ్రీహరి కోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి పీఎస్ఎల్వీ సి 61 రాకెట్ ప్రయోగం ద్వారా %జుూా%-09 అనే సాటిలైట్ విజయవంతం గా కక్షలోకి పంపనుంది. భారత దేశ రక్షణ రంగానికి దోహదపడే ఈ భూ పరిశీలన ఉపగ్రహం ఉపగ్రహాన్ని నింగికి పంపేందుకు ఇస్రో

మిగతా 3 లో..





## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

### ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బీజేపి తిరంగా యాత్ర

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మే16(సాక్ష్యం): భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన

మిగతా 2 లో..

## 2025లో భారత్ జీడీపీ వృద్ధి 6.3 శాతం అంచనా

### అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థ

### ఐక్యరాజ్యసమితి కీలక నివేదిక విడుదల





న్యూఢిల్లీ,మే16(సాక్ష్యం): భారత జీడీపీ 2025 సంవత్సరానికి గానూ 6.3 శాతం ఉండనుందని ఐక్యరాజ్యసమతి అంచనా వేస్తోంది. ఆర్థిక వృద్ధి తక్కువగా ఉంటుందని అంచనా వేసినప్పటికీ.. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలుస్తుందని ఐరాసా తెలిపింది. స్థిరమైన వినియోగం, ప్రభుత్వ వ్యయం మద్దతుగా దేశం పెద్ద ఆర్థిక

మిగతా 3 లో..

# సంపాదకీయం

## అకాల వర్షాలతో కుదేలు !

ఏ ప్రభుత్వం వచ్చినా అన్నదాతలను ఆదుకోవడం లేదన్నది అర్థం అయ్యింది. అకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు లబోదిబోమంటున్నా అధికారులు మాత్రం రైతుల వద్దకు వెళ్లడం లేదు. మార్కెట్ కమిటీలు ఉన్నా ఉత్తిదే అని తేలింది. మంత్రులు ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఇటీవల ధాన్యం అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయింది. అలాగే ధాన్యం కొనుగోళ్లు చురుకుగా సాగడం లేదు. గత ప్రభుత్వం ప్రచారార్భాటం చేసిందే తప్ప కొనుగోళ్లపై చిత్తశుద్ధి ప్రకటించలేదు. ఇప్పుడేమో ధర్నాలు, ఆందోళనలకు బిఆర్ఎస్ పిలుపునివ్వడం సిగ్గుచేటు. ఇకపోతే కాంగ్రెస్ కూడా అదే దారిలో నాడుస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కెటింగ్ సిబ్బందిని పంపి ధాన్యం మొత్తాన్ని కొనేలా ప్రణాళికలు సిద్దం చేయలేదు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడం అన్నదాతలకు కష్టంగా మారింది. ఇప్పటికే ధరల హెచ్చు తగ్గులతో తీవ్రంగా నష్టపోతుండగా, పంటను అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. వరి, వేరుశనగ, జొన్న,మక్క జొన్న ఇలా పంట ఏదైనా కొనుగోళు సక్రమంగా లేవు. మిల్లుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. కొన్నిచోట్ల రైతులు మార్కెట్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేయగా వ్యాపారులను అడగాలని సూచించారు. రైతులు మిల్లుల వద్దకు వెళ్లి కొనుగోలు చేయాలని కోరగా కొందరు నిరాకరించారు. ఓ వైపు మబ్బులు కమ్ముకొస్తున్న వేళ ఉదయం నుంచి సాయంత్రం వరకు చూసి ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో చేసేదేమీ లేక జిల్లాల్లో వేరుశనగ రైతులు మళ్లీ బస్తాల్లో నింపుకొని ఇళ్లకు తీసుకెళ్లారు. పంట పండించడం ఒక ఎత్తయితే పంట అమ్ముకోవడం మరో ఎత్తవుతున్నది. మార్కెట్‌లో వేరుశనగను ఎవరూ ఖరీదు చేయకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. మిల్లుల వద్దకు వెళ్లి అడిగితే తక్కువ ధరకు కొంటామంటున్నరు. ఎకరానికి 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి రావాల్సి ఉండగా, 5 క్వింటాళ్లే వచ్చింది. దిగుబడి తగ్గి నష్టపోగా, ధర లేకపోవడం, వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో సాగుచేయడం భారంగా మారుతోంది. పెట్టిన పెట్టుబడి రాక ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. మద్దతు ధర చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైంది. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో అకాల వర్షానికి వడ్ల బస్తాలు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధాన్యం తూకం వేయకుండా, తూకం వేసిన ధాన్యం తరలించకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని, రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడుస్తున్నదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాల సంఖ్య పెంచి లారీల కొరత తీరుస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నారు. తామే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం పది రోజుల నుంచి తూకం చేయడం లేదు. సొసైటీ వాళ్లను అడిగితే రైస్‌మిల్లర్లు వద్దని చెబుతున్నారని సమాధానం ఇస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి మా రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ధాన్యం కొనకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసింది. మొలకలు వస్తున్నాయి. అధికారులు స్పందించి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాల్సి ఉంది. ఇకపోతే ఇటీవల కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టం మిగిల్చింది. పలు గ్రామాల రైతులు విక్రయానికి తీసుకొచ్చిన జొన్నలతోపాటు తూకం వేసిన జొన్న బస్తాలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. జొన్నలను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చామని, తూకం వేసిన అనంతరం లారీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని రైతులు తెలిపారు. జొన్న బస్తాలను తరలించేందుకు ఒక్కో బస్తాకి రూ.10–రూ.20 తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రం అంతటా ఇదే దుస్థితి నెలకొంది. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టి రైతులకు ఊరట కల్పించాల్సి ఉంది. ఇకపోతే గత నాలుగేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న రైతన్నలకు వాతావరణశాఖ శుభవార్త అందజేసింది. ఈ ఏడాది ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉంది. మే 27ననే నైరుతి రుతుపవనాలు రానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.. వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం నమోదు కావచ్చని అంచనా వేసింది. ఆగస్టు– సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. గతేడాది నైరుతి రుతుపవనాలు రాక ఆలస్యం కావడంతోపాటు..దేశంలోనూ వివిధ ప్రాంతాలకు ఆలస్యంగా విస్తరించడంతో తొలకరి జల్లుల కోసం రైతులు కళ్లు కాయలు కాసే వరకు ఎదురు చూశారు. పైగా నైరుతి రుతుపవనాల ప్రభావం కూడా తొలినాళ్లలో పెద్దగా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండుతున్న ఎండాకాలం ప్రజలందరికీ వాతావరణశాఖ చల్లటి కబురు పంపింది. నైరుతి రుతుపవనాలు ఇప్పటికే అండమాన్‌ను తాకాయి. ఇప్పటికే వర్షాలు లేక జలాశయాలన్నీ ఖాళీ అయ్యాయి. రుతుపవనాలు రాకతో విస్తరంగా వర్షాలు కురవనున్నాయి. సరైన సమయంలో రుతుపవనాలు పలకరిస్తే....సకాలంలో పంటలు వేయడం వల్ల ఆ తర్వాత వచ్చే తుపాన్‌లు, వరదల నుంచి పంటను కాపాడుకునే అవకాశం ఉంది. వాతావరణశాఖ తెలిపిన చల్లని కబురుతో రైతుల ముఖంలో వెలుగులు నిండాయి. ఇప్పటికే పంటపొలాలను సిద్ధం చేసుకుని వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. మనదేశంలో నైరుతి రుతుపవనాల వల్లే విస్తరంగా వర్షాలు కురుస్తాయి. వర్షాధార పంటలకూ ఇవే ఆధారం. దేశంలో జూన్, జులై నెలలో పడే వర్షాలే అత్యంత కీలకం. సాధారణంగా నైరుతి రుతుపవనాలు కొంచెం అటు, ఇటుగా జూన్ తొలివారంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయి. గతేడాది జూన్ 8న రాగా...ఈసారి వారం రోజులు ముందుగానే పలకరించనున్నాయి. ఒకసారి కేరళలోకి ప్రవేశించిన తర్వాత వారం పదిరోజుల్లోనే దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. తెలంగాణ ఏపీ భూభాగంపైకి విస్తరించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాయి. వర్షాధార పంటలపైనే ఆధారపడే తెలుగు రాష్ట్రాల ప్రజలకు నైరుతి రుతుపవనాల రాక ఎంతో కీలకం. అనుకున్న సమయం కన్నా ఆలస్యం కావడం వల్ల తొలినాళ్లలో వర్షాలు లేక ఇబ్బందిపడిన రైతులు... ఆ తర్వాత పంటలు చేతికొచ్చే సమయంలో కుంభవృష్టితో మరోసారి నష్టపోయారు. ఈసారి సకాలంలో వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ కబురుతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి.

# పిల్లల మర్రి ప్రకృతి రమణీయతతో తన్మయమైన ప్రపంచ సుందరీమణులు

మొదటిపేజీ తరువాయి..

వాటి విశిష్టతలు, తెలుసుకున్నారు.మ్యూజియం వద్ద రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక ,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్,ఎస్.పి లతో ఫోటో లు దిగారు. .అనంతరం పిల్లలమర్రి మహా వృక్షం సందర్శించారు. దాదాపు మూడున్నర ఎకరాల్లో విస్తరించి ఎన్నో మానులు కానీ మొదటి మాను ఎక్కడో ఇప్పటికీ తెలుసుకోలేక పోయిన 700 సంవత్సరాల వయస్సు కలిగిన మహా మర్రి వృక్ష ప్రకృతి అందాలను చూసి సుందరీమణులు తన్మయంతో మైమరచిపోయారు. అడుగడుగున తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు బోనాలు, లంబాడ నృత్యం, రంగు రంగుల రంగవల్లి, భారతీయ సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించిన సుందరీమణులు తన్మయంతో పులకించిపోయారు. తెలంగాణ బతుకమ్మ పాటలకు అందాల బొమ్మలు ఆడి పాడి ఆనందించారు. పిల్లల మర్రి చెట్టు చరిత్రను జిల్లా అటవీ శాఖ అధికారి సుందరీమణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ సుందరీమణుల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల నుండి విచ్చేసిన పోటీదారులకు స్వాగతం పలికారు. శతాబ్దాలుగా, లెక్కలేనన్ని మంది సాధువులు మరియు ఆధ్యాత్మిక నాయకులు ఈ వృక్షశాస్త్ర అద్భుతాన్ని సందర్శించారు. మీరందరూ మీ మీ దేశాలను గెలుపొందాలనే ఆశలు మరియు కలలను నిజం చేస్తూ, మీ సంబంధిత దేశాలను గర్వపడేలా చేసే ఆదర్శనీయమైన లక్ష్యంతో తెలంగాణలో ఉన్నారు. మీ రాక మమ్మల్ని చాలా సంతోషపరిచింది మరియు ఈ పట్టణ–ప్రాంతానికి ప్రపంచవ్యాప్త ప్రాముఖ్యతను తెచ్చిపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున విచ్చేసిన సుందరీమణులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఆహ్లాదకరమైన వాతావరణం మరియు ప్రేమగల ప్రజలు ఉన్న భూమి అని, తెలంగాణ సాంస్కృతిక విలువలు, జ్ఞానోదయం మరియు వినోదం కలిసి సాగుతాయనీ అన్నారు. ఈ ప్రకృతి ఒడిలో తిరిగినప్పుడు, మీ చుట్టూ ఉన్న విషయాల గురించి మీరు కొత్త ఆలోచనలను కనుగొన్నారని అనుకుంటున్నట్లు తెలిపారు. ఇది ఖచ్చితంగా ఆత్మను నింపే అనుభవం మరియు మీ ఆలోచనాత్మక మనస్సులకు మరియు స్పందించే యువ హృదయాలకు ఒక విందు అని చెప్పారు. పిల్లల మర్రి ని తెలంగాణ ప్రభుత్వం ఒక ఆధ్యాత్మిక సముదాయంగా అభివృద్ధి చేసిందనీ ఎందుకంటే చెట్టు మరియు ఆలయం ఆకట్టుకునే కలయికగా ఉ న్నాయన్నారు. ఈ పవిత్రమైన మర్రి చెట్టు యొక్క వైభవం దాని అనేక ఊడలు, కొమ్మలు మరియు పచ్చదనంతో నిండిన విశాలమైన విస్తీర్ణంలో ఉంది. ఇది భారతదేశంలోనే పురాతనమైన జీవన మర్రి చెట్టనీ అన్నారు. పోటీదారులు తమ ప్రయత్నాలలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక ప్రాంతాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని కోరారు. పర్యాటకం అనేది కేవలం పర్యాటకులకు మాత్రమే కాదని ఎంతో మందికి స్వయం ఉపాధి, ప్రాంత సామాజిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. స్తానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల మర్రి అనేది కేవలం పాలమూరు జిల్లాకు మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రం, భారత దేశానికి గర్వకారణమని అన్నారు. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆసియా ఖండం సుందరీమణులు పాలమూరు జిల్లాలోని పిల్లల మర్రి విశిష్టతలను వీక్షించేందుకు విచ్చేసినందుకు గర్వకారణంగా ఉందని అన్నారు. ప్రపంచ సుందరీమణులు ఎన్నో తీపి జ్ఞాపకాలతో తిరిగి వెళతారని పేర్కొన్నారు. పిల్లల మర్రి మహావృక్షం 700 సంవత్సరాల క్రితం జన్మించిందని, మరో 700 సంవత్సరాలు జీవించి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, గద్వాల శాసన సభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి, నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ డి. జానకి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వానాకాలం సాగుకు సన్నద్ధం కండి



మొదటిపేజీ తరువాయి..

దాడులు నిర్వహించాలని, రాష్ట్ర సరిహద్దులు అన్ని చోట్ల టాస్క్ ఫోర్స్ నిఘా ఉంచాలని చెప్పారు. కల్తీ విత్తనాలు విక్రయించే, నిల్వలు, రవాణా చేస్తున్న వారెవరినీ ఉ పేక్షించకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలన్నారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మాట్లాడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారిని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. కల్తీ విత్తనాల బారిన పడకుండా రైతుల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు చెప్పారు. అన్ని జిల్లాల్లో సరిపడే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రి గారికి వివరించారు. ఈ సీజన్లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉ ంటుందని, రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్లో ఉన్నాయని చెప్పారు. ఎరువులు, విత్తనాల గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి భరోసానిచ్చారు. ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో, రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనలను రైతులు గమనించాలన్నారు.

## ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్

మొదటిపేజీ తరువాయి..


ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు–అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025–26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034–35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025–26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగు తుందని అంచనా వేశారు. 2034–35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు– ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు– ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు– చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టు–కుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైనా దృష్టి సారించాలి.. ఫ్యూచర్ సీటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు– చేయాలని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు– చేయాలని సూచించారు. అలాగే, సెక్రటె–రియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను అందుబాటులోకి తీసుకు రావాలని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం



మొదటిపేజీ తరువాయి..

దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేడ్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థయిర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. ఇకపోతే ఈ దాడితో భారత సైనికపాటవాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు.



## యూపీఎస్సీ జాబ్ క్యాలండర్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

పోటీ పరీక్షల తేదీలకు సంబంధించిన జాబ్ క్యాలండర్‌ను తాజాగా యూపీఎస్సీ విడుదల చేసింది. ఇందులో యూపీఎస్సీ నిర్వహించే పరీక్షల తేదీలు, నోటిఫికేషన్ విడుదల తేదీలు, దరఖాస్తుల స్వీకరణ తేదీలు ఉంటాయి. ఈ మేరకు జాబ్ క్యాలెండర్‌ను గురువారం కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. యూపీఎస్సీ భర్తీ చేసే వివిధ ఉద్యోగాలకు సంబంధించిన పరీక్ష తేదీల షెడ్యూల్‌ను అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ 20226 పరీక్ష మే 24న, మెయిన్స్ పరీక్ష ఆగస్టు 21న జరగనున్నాయి.యూపీఎస్సీ సీఎస్ఈ 2026 నోటిఫికేషన్ జనవరి 14న విడుదల, ఫిబ్రవరి 3 వరకు దరఖాస్తుల స్వీకరణ. నేషనల్ డిఫెన్స్ అకాడమీ/నేవల్ అకాడమీ, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (యూపీఎస్సీ ఎన్డీఏ/ఎన్ ఏ, సీడీఎస్ 1) ప్రవేశ పరీక్ష 2026 ఏప్రిల్ 12న జరగనుంది.ఐఈఎస్ 2026 నోటిఫికేషన్ 2026 ఫిబ్రవరి 11న విడుదల, మార్చి 3 వరకు దరఖాస్తుల స్వీకరణ, జూన్ 9వ తేదీన రాత పరీక్ష నిర్వహణ. సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ ఎగ్జామినేషన్ 2026 నోటిఫికేషన్ ఫిబ్రవరి 18న విడుదల, మార్చి 10 వరకు దరఖాస్తుల స్వీకరణ, జూలై 19న రాత పరీక్ష.యూపీఎస్సీ సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ 2026 పరీక్ష జూలై 19న నిర్వహిస్తారు.




## సుప్రీం జడ్జి జస్టిస్ బేలా త్రివేది పదవీవిరమణ

మొదటిపేజీ తరువాయి..

స్టార్ట్ అయ్యింది. సుప్రీంకోర్టు ఇచ్చిన అనేక కీలక తీర్పుల్లో బేలా త్రివేది పాత్ర ఉన్నది. బేలా త్రివేది జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన కోర్టులోనే.. ఆమె తండ్రి కూడా జడ్జిగా ఉన్నారు. ఈ విషయం అప్పట్లో చర్చనీయాంశమైంది. లిమ్కా బుక్ ఆఫ్ ఇండియన్ రికార్డుల్లోకి కూడా ఆమె ఎక్కారు. 2021, ఆగస్టు 31వ తేదీన అత్యున్నత న్యాయస్థానం బేలా త్రివేదిని జడ్జిగా ప్రమోషన్ కల్పించారు. ఆ సమయంలో మొత్తం 9 మంది కొత్త జడ్జీలను ప్రకటించారు. ముగ్గురు మహిళల్లో ఈమె ఒకరు. వెనుకబడిన తరగతుల వారికి 10 శాతం కోటా ఇవ్వాలని తీర్పు ఇచ్చిన అయిదుగురు సభ్యుల ధర్మాసనంలో బేలా త్రివేది ఉన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటు- చేసిన ఏడుగురు సభ్యుల ధర్మాసనంలోనూ ఆమె ఉన్నారు. ఎస్సీ జాబితాలో మార్పులు చేయంటే అది పార్లమెంట్ ద్వారే చేయాలని ఆమె ఓ 85 పేజీల నివేదిక తయారు చేసింది. పోక్సో చట్టానికి చెందిన ఓ కేసులో కీలక తీర్పు ఇచ్చారు. కామవాంఛతో మైనర్లను తాకితే అది లైంగిక దాడి అవుతుందని 2021లో తీర్పు ఇచ్చిన బెంచ్‌లో ఆమె ఉన్నారు. గుజరాత్‌లోని పటాన్‌లో 1960, జూన్ 10వ తేదీన ఆమె జన్మించారు. గుజరాత్ హైకోర్టులో ఆమె పదేళ్ల పాటు- లాయర్గా ప్రాక్టీస్ చేశారు. 1995, జూలై 1వ తేదీన అహ్మదాబాద్‌లోని సెషన్స్ కోర్టులో జడ్జిగా నియమించారు. హైకోర్టులో రిజిస్ట్రార్ విలిలెన్స్, గుజరాత్ సర్కారులో న్యాయ కార్యదర్శిగా చేశారు.రిటైర్మెంట్ సందర్భంగా సుప్రీకోర్టు న్యాయవాదుల సంఘాలు ఎటువంటి ఫేర్‌వెల్ కార్యక్రమాన్ని ఏర్పాటు- చేయలేదు. దీని పట్ల విమర్శలు వస్తున్నాయి. సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మాషి.. లాయర్ సంఘాలను తప్పపట్టారు. సాధారణంగా సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్, సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డు అసోసియేషన్ సంఘాలు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుంటాయి. అయితే జస్టిస్ బేలా త్రివేది రిటైర్మెంట్ గురించి మాత్రం ఆ సంఘాలు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదు.

## ముగిసిన కాళేశ్వరం కమిషన్ విచారణ

మొదటిపేజీ తరువాయి..

ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గతేడాది నుంచి విచారణ చేస్తోంది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై కమిషన్ విచారణ జరిపింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను విచారించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. కాగ్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికలను కూడా కమిషన్ పరిశీలించింది. అన్ని అంశాలను కమిషన్ పరిగణనలోకి తీసుకొంది. గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ను కూడా విచారణకు పిలవాలని కమిషన్ మొదట భావించింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో వారిని విచారణకు పిలవాల్సిన అవసరం లేదన్న అభిప్రాయానికి కమిషన్ వచ్చినట్టు- సమాచారం.

## మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు

మొదటిపేజీ తరువాయి..

సహచర మంత్రులే చెబుతున్నారని, సచివాలయం లోపల కాంట్రాక్టర్లు ధర్నాలు చేయడం చూస్తే, ఈ వ్యవస్థలో కమిషన్ వ్యవహారం ఎంత లోతుగా ఉందో స్పష్టమవుతోందన్నారు. మంత్రుల పేర్లను బహిర్గతం చేసి ప్రజలకు సత్యం చెప్పాలని కొండా సురేఖని కోరుతున్నానని, రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ, ఈ ఆరోపణలపై విచారణకు ఆదేశిస్తారా? అంటూ కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు.



అయితే దీనిపై కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తప్పుగా ప్రచారం చేస్తోందని, తన మాటల ఉద్దేశం గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులపైనేనని స్పష్టం చేశారు. పనులకు అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారు అన్నదే నా మాట. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలపై ఎలాంటి విమర్శలు చేయలేదంటూ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారానికి తావు ఇవ్వడం సరైంది కాదని ఆమె పేర్కొన్నారు. ఓ అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ సందర్భంగా తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. వరంగల్‌లోని కృష్ణా కాలనీలో బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.4.5కోట్లతో భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. 'క్లియరెన్స్ కోసం మంత్రుల వద్దకు కొన్ని ఫైల్స్ వస్తుంటాయి. మామూలుగా మంత్రులు అలాంటి ఫైల్స్ వచ్చినప్పుడు డబ్బులు తీసుకుని క్లియరెన్స్ ఇస్తుంటారు. మేం మాత్రం మాకు నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు.. సామాజిక బాధ్యతగా స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరాం' అని ఆమె వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది.తన వ్యాఖ్యలు కలకలం సృష్టించడంతో కొండా సురేఖ వివరణ ఇచ్చారు. భారాస ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. ఇలా తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదని చెప్పారు. ఏ పని–కై–నా అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారని అన్నానని తెలిపారు.

# ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

మొదటిపేజీ తరువాయి..

ఏయిర్‌ఫోర్స్ అధికారుల పని తీరును పొగడటానికి తనకు మాటలు సరిపోవటం లేదన్నారు. యావత్ దేశం తరపునుంచి మరోసారి ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఏయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఏయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు' అంటూ పొగడ్తల వర్షం కురిపించారు.గురువారం జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్ ఎన్నోఏళు ్లగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టు-కొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు భారత్ అర్ధరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటు-ందో చూపించిందని.. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్‌నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు. భుజ్ వైమానిక స్థావరం అనేక పాకిస్థాన్ డ్రోన్‌లను కూల్చడాన్ని ప్రస్తావిస్తూ..సైన్యాన్ని ప్రశంసించారు. 1965లోనూ పాకిస్థాన్‌పై మన విజయానికి భుజ్ సాక్షిగా నిలిచిందని గుర్తు చేశారు. ఇదిలావుంటే ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు



మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్‌లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు.

అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు రూ.8,540 కోట్లు-) ఆ దేశానికి మంజూరయ్యాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. భారత్ చేసిన వైమానిక దాడుల్లో 14 మంది మసూద్ కుటు-ంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ఆ దేశ ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేవలం మసూద్ కుటు-ంబానికి రూ.14 కోట్లు- చెల్లించే అవకాశం ఉంది. అదనంగా భారత్ దాడుల్లో ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మిస్తామని పాక్ ప్రధాని హామీ ఇచ్చారు.

# ఇస్రో మరో ముందడుగు..


మొదటిపేజీ తరువాయి..

శాస్త్రవేత్తలు శ్రీహరికోటలో అన్ని సన్నాహాలు సిద్ధం చేసింది. రాకెట్ అసెంబ్లింగ్ భవనం వద్ద రాకెట్ అనుసంధాన పనులు పూర్తి చేసి %ూూూం.. జ%61 రాకెట్ ను ప్రయోగ వేదిక వద్దకు విజయవంతం గా తరలించి రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇస్రోకు ఎంతో పేరు ప్రతిష్ఠలు తీసుకు వస్తున్న పిఎస్ఎల్వి లాంచ్ వెహికల్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పీఎస్ఎల్వీ సి 61 రాకెట్ ప్రయోగం ద్వారా ఈవో ఎస్ జీరో నైన్ (%జూరూ..09) =ూూూ-1దీ% ఉపగ్రహాన్ని నింగికి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు అన్ని పనులు పూర్తి చేశారు. పిఎస్ఎల్వీ సి 61 రాకెట్ ను నాలుగు దశలుగా శాస్త్రవేత్తలు నిర్మించారు. ఈ ప్రయోగం ద్వారా భారత దేశానికి చెందిన %జూరూ-09 (=ూూూ-1దీ) జ+ఖ ూూ, ూజూూ%-1 అనబడే మూడు ఉపగ్రహలను, అంతేకాకుండా %ఖూ% కు చెందిన %ూనూజుచీ×శ ూూ% అదేవిధంగా %ూూూచీణ% దేశానికి చెందిన %ూబౌూ%-1 ఉపగ్రహాలను 529 కిలోమీటర్ల ఎత్తున ఉన్న %ూఖచీ శ్చీ-జుంూచీూ ూ=దీ×ం% సూర్యానువర్తన కక్ష లోకి ఈ ఉపగ్రహాలను విజయవంతం గా పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు పనులు పూర్తి చేసి ఇస్రో 101 వ రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు..అయితే గత ఏడాది చివరలో పిఎస్ఎల్వీ సి 60 రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత ఇన్నాళ్లకు ఇస్రో మరో %జూంశ్రీజ%61 రాకెట్ ను షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుండి ఈ నెల 18న ఉదయం 5.59 నిమిషాలు కు ఈ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా ప్రయోగించేందుకు ఇస్రో సర్వం సిద్ధమైంది. అయితే ఇస్రో 100 వ రాకెట్ ప్రయోగం ద్వారా జిఎస్ఎల్వి ఎఫ్ 15 ప్రయోగించి ఘనవిజయాన్ని సాధించి ఉంది. ఇది ఇలా ఉంటే 101 వ రాకెట్ ప్రయోగం ద్వారా పిఎస్ఎల్వీ సి 61 రాకెట్ ప్రయోగాన్ని ప్రయోగించి దేశ సరిహద్దుల్లో ఇటీవల నెలకొన్న కొన్ని ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇస్రో ఈ నిఘా ఉపగ్రహమును అవసరాన్ని గుర్తించి చకచకా పనులు పూర్తిచేసి ఈ నెల 18వ తేదీన ఉదయం 5.59 ని,,లకు తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుండి ఈ %జూంశ్రీజ% 61 రాకెట్ ప్రయోగాన్ని జరిపేందుకు ఇప్పటికే ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగ పనులను పూర్తి చేశారు .ఇస్రో ప్రస్తుతం 1710 కేజీలు బరువు కలిగిన ఈ ఓ ఎస్ 09 ఉపగ్రహంను ఇస్రో శాస్త్రవేత్తలు నిర్దేశిత కక్ష్యలోకి పంపనుంది. %జూరూ%.09 పేరుతో ప్రయోగిస్తున్న %=ూూూ..1దీ% భూపరిశీలన ఉపగ్రహం కూడా అత్యంత శక్తివంతంగా దేశ సరిహద్దు ప్రాంతాలను అందులో ఉగ్రవాద కదలికలను రాత్రి పగలు తేడా లేకుండా పసికట్టే సామర్థ్యం కలిగి ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే వెల్లడించారు. వచ్చే ఐదేళ్లలో ఇస్రో దేశ రక్షణ కోసం కనీసం 52 నిఘా ఉపగ్రహాలను భూకక్షలోకి ప్రవేశపెట్టి భారతీయ రక్షణ రంగానికి విలువైన సేవలు అందించేందుకు ఇస్రో సైంటిస్టులు అహర్నిశలు శ్రమిస్తున్నారు.. శత్రువుల పనితీరును పసిగట్టేందుకు, సరిహద్దులను పర్యవేక్షించేందుకు ,సైనిక కార్యకలాపాల సమయంలో త్రివిధ దళాలకు సాయపడేందుకు ఈ %జూరూ-09 ూూ% ఉపయోగపడుతుందని ఇస్రో వర్గాలనుంచి సమాచారం. అందుకే ప్రస్తుతం ఈ %జూరూ%..09 ఉపగ్రహ ప్రయోగంపై దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.




# సింధూ నదీ జలాల వినియోగం
## భారీ రిజర్వాయర్ల నిర్మాణం
## తక్షణ ప్రణాళికలు సిద్ధంచేస్తోన్న ప్రభుత్వం

న్యూఢిల్లీ,మే16(సాక్ష్యం): సింధు, జీలం, చీనాబ్ నదులపై కొత్తగా డ్యామ్‌లు, భారీ రిజర్వాయర్లు త్వరితగతిన నిర్మించాలని భారత్ భావిస్తోంది. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతోంది. ఈ మేరకు శీఘ్ర ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. పాక్‌కు ఇక్కడి నుంచిచుక్కనీరు కూడా వెళ్లకుండా ఉండేలా వీటిని అమలు చేయబోతున్నారు. ఏప్రిల్ 22 పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోయిన తర్వాత పాకిస్థాన్‌తో భారత్.. సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సింధు నది, దాని ఉప నదులైన జీలం, చీనాబ్ జల వనరుల్ని మరింత మెరుగ్గా ఉపయోగించుకునేందుకు ఆయా నదులపై కొత్త ప్రాజెక్టుల ప్రణాళిక, అమలును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా రణబీర్ కాలువను విస్తరించే ప్రణాళికను కూడా సిద్ధం చేస్తున్నట్లు- సమాచారం. ఇది భారత్ చేపట్టాలని భావిస్తోన్న కీలక ప్రణాళికలలో ఒకటి. రణబీర్ కాలువ పొడవును 120 కి.మీ.కు రెట్టింపు చేయాలని, తద్వారా సెకనుకు 150 క్యూబిక్ మీటర్ల నీటిని మళ్లించడానికి వీలు కలుగుతుందని అంటు-న్నారు. ప్రస్తుతం దీని సామర్థం 40 క్యూబిక్ మీటర్లు. దీంతోపాటు-, సింధు, చీనాబ్, జీలం నదుల నుండి నీటిని మూడు ఉత్తర భారత రాష్ట్రాలలోని నదుల్లోకి తరలించే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు- రాయిటర్స్ వార్తా సంస్థ చెబుతోంది. ప్రస్తుతం సింధు దాని ఉప నదులపై ఉన్న చిన్న జలవిద్యుత్ ప్రాజెక్టుల సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 3,360 మెగావాట్ల నుండి 12,000 మెగావాట్లకు పెంచాలని భావిస్తున్నట్లు- చెబుతున్నారు. కొత్తగా భారత్ ఈ నదులపై కనీసం ఐదు నీటి నిల్వ ప్రాజెక్టులను గుర్తించిందని, వాటిలో నాలుగు చీనాబ్, జీలం ఉపనదులపై ఉన్నాయని తెలిపింది. కాగా, పాకిస్తాన్‌లోని దాదాపు 80 శాతంపొలాలకి, అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులు కూడా సింధు నీటి ప్రవాహంపై ఆధారపడి ఉన్నాయి. పాకిస్తాన్ తో భారత్ సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకున్న తర్వాత మే ప్రారంభంలో పాకిస్తాన్‌లోని కీలకమైన ప్రాజెక్టుల్లో నీరు 90శాతం వరకు తగ్గిందిని చెబుతున్నారు. సింధునది టిబెట్‌లోని మానసరోవర్ దగ్గర ఉద్భవించి, అరేబియా సముద్రంలో కలుస్తుంది. ఈ నది భారత్ లోని ఉత్తర, పాకిస్తాన్ లోని తూర్పు, ఆగ్నేయ ప్రాంతాల్లో ప్రవహిస్తుంది.



# హరీష్ రావు నివాసానికి కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

సమాచారం. దీంతో పాటు హరీష్ రావు తండ్రి ఆరోగ్య పరిస్థితిని కూడా కేటీఆర్ అడిగి తెలుసుకున్నట్లు- తెలుస్తుంది. అయితే, మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు ప్రయాణమై వెళ్ళనున్నారు. తన కుమారుడి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం కోసం ఆమె అమెరికాకు వెళ్తున్నారు. ఇప్పటికే యూఎస్ లో కవిత భర్త అనిల్ ఉన్నారు. ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఇటువంటి సమయంలో కేటీ-ఆర్, హరీశ్ రావు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో ఉత్కంఠ రేపుతుంది. కాగా శుక్రవారం ఉదయం మాజీ మంత్రి హరీష్‌రావు నివాసానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. ఈ మధ్య కాలంలో పార్టీలో లుకలుక ఉన్నాయని పుకార్లకు అన్ని వైపుల నుంచి వస్తున్నాయి. మొన్న వరంగల్ సభ కోసం జరిగిన ప్రిపరేషన్‌లో హరీష్‌రావును పక్కన పెట్టారనే చర్చ మాత్రం పార్టీలోనే జరిగింది. నేరుగా ఎవరూ దీనిపై మాట్లాడకపోయినా గుసగుసలు మాత్రం గట్టిగానే వినిపిస్తున్నాయి. మరోవైపు కవిత కూడా తన కార్యక్రమాలు జాగృతి సమితి పేరుతో చేసుకుంటున్నారు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో మార్గంలో వెళ్తుండటంతో కచ్చితంగా అనేక అనుమానాలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఈ ఆరోపణలు ఎక్కువయ్యాయి. దీనిపై కవిత కూడా వాటికి ఆజ్యం పోసేలా మాట్లాడారు. ఇలాంటి పుకార్లకు పార్టీ అధినాయకత్వమే చెక్ పెట్టాలని అన్నారు. తామంతా కేసీఆర్ సైనికులం అని చెప్పుకొచ్చారు. కొన్ని రోజుల తర్వాత ప్రెస్‌మీట్ పెట్టిన హరీష్‌రావు కూడా అదే సమాధానం చెప్పారు. తామంతా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజల కోసం పోరాడుతున్నామని అన్నారు. కేసీఆర్ ఏం చెబితే దాని కోసం పని చేస్తామని అన్నారు. కేటీఆర్‌కు నాయకత్వం అప్పగించినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన నాయకత్వంలో వర్క్ చేస్తామన్నారు. హరీష్‌రావు, కవిత స్టేట్మెంట్స్ అలా ఇవ్వడమే కాకుండా కేటీఆర్ కూడా మరో అడుగు ముందుకేశారు. నేరుగా హరీష్‌రావు ఇంటికెళ్లి సమావేశమయ్యారు.

## ఖర్గేను దళిత ప్రధాని చేస్తామని అనగలరా?

కరీంనగర్,మే 16(సాక్ష్యం): బీఆర్ఎస్ పగ్గాలు దళితునికి ఇవ్వాలంటున్న రేవంత్ రెడ్డి.. ఖర్గేను ప్రధాని చేస్తామని ఎందుకు అనడం లేదని.. రాహుల్ గాంధీనే పిఎం చేస్తామని ఎందుకు అంటున్నారని బిఆర్ఎస్ నేత,మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. రాహుల్ నాయకత్వంలో పని చేద్దామని రేవంత్ అంటారే తప్ప ఖర్గే నాయకత్వం గురించి మాట్లాడతారా అని అడిగారు. ఖర్గే దళితుడు కనుకనే ఆయనకు విలువ ఇవ్వడం లేదని అన్నారు. కులగణన రాహుల్ చెబితే చేశామని అంటాడు తప్ప ఖర్గే సూచనలతో అని ఎపుడైనా రేవంత్ అన్నాడా అని ప్రశ్నించారు. 50 సంవత్సరాలు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు కుల గణన ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. తమ నేతలను బిల్లా రంగా అని సంబోధించడం ద్వారా రేవంత్ రెడ్డి సీఎం పదవి స్థాయిని తగ్గించారని ఆరోపించారు. బిల్లా రంగాల చేష్టలు రేవంత్ రెడ్డివే అని విమర్శించారు. బిల్లా రంగాల స్థాయిని కూడా రేవంత్ రెడ్డి ఎప్పుడో దాటిపోయారని.. చార్లెస్ శోభరాజ్‌ను మించిపోయారని ఎద్దేవా చేశారు. కరీంనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కొప్పుల ఈశ్వర్ మీడియాతో మాట్లాడుతూ.. పాలన చేతగాక పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజకీయ పార్టీల నాయకత్వం అనేది వాటి అంతర్గత వ్యవహారమని కొప్పుల ఈశ్వర్ అన్నారు. మహేశ్ కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా మమ్మల్ని అడిగి చేశారా అని నిలదీశారు. ఆయన్ను ఎందుకు పీసీసీ అధ్యక్షుడిని చేశారు.. ఆ పదవి దళితుడికి ఎందుకు ఇవ్వలేదని మేమైనా అడిగామా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా పని చేసే పార్టీ అని.. ఎవరైతే తెలంగాణ ప్రజలకు ఎక్కువ మేలు జరుగుతుందో వారినే బీఆర్ఎస్ ఎంచుకుంటు-ందని స్పష్టం చేశారు. 2014కి ముందు దళిత ముఖ్యమంత్రి అని అన్నారని.. అప్పటికీ మేం అధికారంలోకి రాలేదని.. విజయ రామారావును బీర్ఎస్ ఎ÷-లోర్ లీడర్‌గా నియమించారని గుర్తుచేశారు. వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్నిఅభివృద్ధి చేసే విజన్‌ను సిద్ధం చేసుకున్న కేసీఆర్ సీఎం అయితేనే మంచిది అనుకుని పార్టీ తెలంగాణ ముక్త కంఠంతో నిర్ణయం తీసుకుందని తెలిపారు. అందుకే దళితుడు సీఎం కాలేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా వచ్చిన రాష్ట్రం కనుక కేసీఆర్ తప్ప ఎవ్వరు సీఎం అయినా రాష్ట్రానికి నష్టం జరిగేదని కొప్పుల ఈశ్వర్ తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయినంక రాష్ట్ర పరిస్థితి ఏమైందో చూస్తునే ఉన్నామని అన్నారు.

# 2025లో భారత్ జీడీపీ వృద్ధి 6.3 శాతం అంచనా

మొదటిపేజీ తరువాయి..

వ్యవస్థలలో ఒకటిగా నిలిచింది. గురువారం ఐక్యరాజ్యసమితి ఓ కీలక నివేదికను విడుదల చేసింది. '2025 మధ్యలో ప్రపంచ ఆర్థిక పరిస్థితి-అవకాశాలు' పేరిట ఈ రిపోర్ట్ వెలువడింది.'2025లో వృద్ధి అంచనాలను 6.3 శాతానికి తగ్గించినప్పటికీ, బలమైన ప్రైవేట్ వినియోగం, ప్రభుత్వ పెట్టుబడుల కారణంగా భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉంది' అని %ఖచీ% ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం పేర్కొంది.

వాణిజ్య ఉద్రిక్తతలు పెరగడం, విధానపరమైన అనిశ్చితి నెలకొనడం లాంటి సమస్యలు తలెత్తడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రమాదకర పరిస్థితిలో ఉంది. ఇటీవల %ఖూ% సుంకాల రేటును పెంచడంతో.. ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి. ఇది గ్లోబల్ సప్లై చైన్‌ను దెబ్బ తీసింది. అలాగే ఆర్థిక సంక్షోభం ముప్పు వాటిల్లింది.రిపోర్ట్ ఓ అంచనా అయినప్పటికీ.. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందని.. దీనికి స్థిరమైన వినియోగం, ప్రభుత్వ వ్యయం మద్దతు ఇస్తోందని నివేదిక పేర్కొంది. 2024లో 7.1 శాతంగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ 2025లో 6.3 శాతం వృద్ధి చెందుతుందని అంచనా. 'యునైటెడ్ స్టేట్స్ సుంకాలు వస్తు ఎగుమతులపై ప్రభావం చూపుతున్నప్పటికీ, ప్రస్తుతం మినహాయింపు పొందిన రంగాలు %-% ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఎనర్జీ, రాగిగా ఉన్నాయి. ఇవి ఆర్థిక ప్రభావాన్ని పరిమితం చేయవచ్చు. అయితే ఈ మినహాయింపులు శాశ్వతంగా ఉండకపోవచ్చు' అని ఐరాస పేర్కొంది.2025లో భారతదేశానికి 6.3 శాతం వృద్ధి అంచనా.. ఈ సంవత్సరం జనవరిలో ప్రచురించబడిన %ఖచీ% ప్రపంచ ఆర్థిక పరిస్థితి ప్రాస్పెక్ట్స్ 2025(6.6 శాతం) కంటే కొంచెం తక్కువే అయినప్పటికీ.. 2026కి భారతదేశ %+ఌూ% వృద్ధి 6.4 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. భారతదేశంలో స్థిరమైన ఆర్థిక పరిస్థితుల మధ్య నిరుద్యోగం చాలావరకు స్థిరంగా కొనసాగుతోంది. భారతదేశంలో ద్రవ్యోల్బణం 2024లో 4.9 శాతం నుంచి 2025లో 4.3 శాతానికి తగ్గుతుందని కేంద్ర బ్యాంకు టార్గెట్ రేంజ్‌లోనే ఉంటుందని నివేదిక పేర్కొంది. తగ్గుతున్న ద్రవ్యోల్బణం దక్షిణాసియా ప్రాంతంలోని చాలా కేంద్ర బ్యాంకులు 2025లో ద్రవ్య సడలింపును ప్రారంభించడానికి లేదా కొనసాగించడానికి అనుమతించింది. ఫిబ్రవరి 2023 నుంచి తన పాలసీ రేటును 6.5 శాతం వద్ద స్థిరంగా ఉంచిన భారత రిజర్వ్ బ్యాంక్, ఫిబ్రవరి 2025లో తన సడలింపు సైకిల్ ప్రారంభించిందని నివేదిక పేర్కొంది. అదే సమయంలో, బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంక ప్రభుత్వాలు %×వీఖీ% మద్దతు ఉన్న కార్యక్రమాల కింద ఆర్థిక ఏకీకరణ, ఆర్థిక సంస్కరణలను కొనసాగించాలని భావిస్తున్నాయి. ప్రపంచ %+ఌూ% వృద్ధి ఇప్పుడు 2025లో కేవలం 2.4 శాతంగా అంచనా వేస్తుండగా.. ఇది 2024లో 2.9 శాతంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వృద్ధి 2025కి 2.4 శాతంగా, 2026కి 2.5 శాతంగా అంచనా వేసింది ఐరాస. ఇక అమెరికాలో వృద్ధి 2024లో 2.8 శాతం నుంచి 2025లో 1.6 శాతానికి గణనీయంగా తగ్గుతుందని అంచనా వేశారు. అధిక సుంకాలు, విధాన అనిశ్చితి ప్రైవేట్ పెట్టుబడి, వినియోగంపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. ఈ సంవత్సరం చైనా వృద్ధి 4.6 శాతానికి మందగించవచ్చని అంచనా. ఇది వినియోగదారుల సెంటిమెంట్‌ను, ఎగుమతి ఆధారిత తయారీలో అంతరాయాలు, కొనసాగుతున్న ఆస్తి రంగ సవాళ్లను ప్రతిబింబిస్తుంది. బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికాతో సహా అనేక ఇతర ప్రధాన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు కూడా వాణిజ్యం బలహీనపడటం, పెట్టుబడులు మందగించడం, వస్తువుల ధరలు తగ్గడం వల్ల వృద్ధి తగ్గుదలలను ఎదుర్కొంటున్నాయి. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలకు, ఈ ఆర్థిక అనిశ్చిత ఉద్యోగాలను సృష్టించడం, పేదరికాన్ని తగ్గించడం, అసమానతలను పరిష్కరించే అవకాశాలను దెబ్బతీస్తుందని ఐరాస పేర్కొంది. 2024లో 4.5 శాతం నుంచి 2025లో 4.1 శాతానికి వృద్ధి మందగించవచ్చని అంచనా వేశారు.

# ఇందిర సౌర గిరి జల వికాసం

## మరో పథకం ప్రారంభించనున్న ప్రభుత్వం
## 6 లక్షల ఎకరాల పోడు రైతులకు ప్రయోజనం
## ఈ నెల 18న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభం

రైతు భరోసాపై ఇటీవల శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం తాజాగా పోడు రైతులకు తీపి కబురు చెప్పింది. తెలంగాణ వ్యాప్తంగా పోడు పట్టాలు పొందిన 2.10 లక్షల మంది రైతులకు 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తద్వారా 6 లక్షల ఎకరాల మేర పోడు రైతులకు ప్రయోజనం చేకూరనుంది. అందించనున్నారు. ఈ నెల 18న అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కోసం వచ్చే ఐదేళ్లలో (ఈ ఆర్థిక ఏడాది నుంచి 2029-30 వరకు) దాదాపు రూ.12,600 కోట్లను ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత సంవత్సరంలో సర్కార్ రూ.600 కోట్ల ను ఖర్చు చేయనుండగా, వచ్చే ఏడాది నుంచి నాలుగేళ్ల పాటు రూ.3వేల కోట్ల చొప్పున పోడు పట్టాలు పొందిన రైతుల కోసం ఖర్చు చేయనున్నారు. ఇందిర సౌర గిరి జల వికాసం అమలుకు ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులను ప్రభుత్వం వినియోగించనుందని సమాచారం. రాష్ట్రంలోని పోడు పట్టాల రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఈ స్కీమ్ అమలు చేయాలని భావిస్తోంది. పోడు పట్టాలు పొందిన రైతులకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం అమలుకు అనుమతులు మంజూరు చేస్తూ గురువారం (మే 15న) తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసింది. ఈ స్కీమ్ ద్వారా పోడు పట్టాలు పొందిన రైతుల భూముల్లో బోర్లు వేయడం, వాటికి సోలార్ పంపు సెట్లు అందించడం లాంటి మరెన్నో మౌలిక సౌకర్యాలను ప్రభుత్వం కల్పించనుంది. పోడు రైతులకు ఎలాంటి ఖర్చులు లేకుండా, ప్రభుత్వమే ఆ ఖర్చులను భరించనుంది. గిరిజనులపై ఎలాంటి బారాన్ని మోపడం లేదని అధికారులు తెలిపారు.

మండలాల వారీగా మే 25వ తేదీ వరకు అర్హులైన ఎస్టీ రైతులను గుర్తించాలి. జూన్ 10 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలనతో పాటు భూగర్భ జలాల సర్వే, ఇతర అంచనాలు సిద్ధం చేయాలి. జిల్లాస్థాయిలో మే 30 నాటికి సర్వే, ఇతర పనులకు టెండర్లు సైతం ఖరారు చేయాలి. జూన్ 25 నాటికి ఎంపిక చేసిన ప్రాంతాల్లో పనులు అప్పగించాలి. జూన్ 26 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు పోడు భూముల అభివృద్ధి, బోరుబావుల ఏర్పాటు, సోలార్ పంపుసెట్ల ఏర్పాటు, లాంటి మౌలిక సదుపాయాలు కల్పించి.. ఉద్యాన పంటల పనులు చేసి, యూనిట్ల వినియోగపత్రాలను సమర్పించాలని ప్లాన్ చేశారు.


MANAPPURAM HOME FINANCE LTD.
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
రిజిస్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. ఫోన్ నంబర్: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

**డిమాండ్ నోటీసు**

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1. | గణిపాక వంశీ, గణిపాక పద్మ, హన్మకొండ రమేష్ NLAP0072005479 వరంగల్ | మొగిలిచెర్ల గ్రామం, గీసుకొండ మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ, పిన్‌కోడ్: 506006 వద్ద ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఇల్లు ఓపెన్ ప్లేస్ విస్తీర్ణం 473.43 చ.గజాలు లేదా 408.57 చ.మీటర్లు జిడబ్ల్యుఎంసి ఇం.నం. 48-2-61, (జిపి ఇం.నం. 2-40) తూర్పు- గణిపాక కొమురయ్య ఇల్లు, పడమర- మేకల కొమురయ్య ఇల్లు, దక్షిణం- 12' వైడ్ రోడ్, ఉత్తరం- గొల్లపెల్లి సాంబయ్య ఇల్లు | 19-04-2025 | 23-04-2025 & రూ.810557/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం u/s 13(4)ని MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.

SARFAESI చట్టం యొక్క S- 13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

తేది: 17-05-2025
ప్రదేశం: తెలంగాణ

సం/-
అధీకృత అధికారి,
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



MANAPPURAM HOME FINANCE LTD.
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
రిజిస్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. ఫోన్ నంబర్: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

**డిమాండ్ నోటీసు**

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1. | గోపాలపురం కళావతి గోపాలపురం వెంకటేష్ గోపాలపురం కోటేశ్వర్ /NLAP0111014026/ తిరుమల టాలీస్ X రోడ్ | చిన్నకోడూరు గ్రామం, చిన్నకోడూరు మండలం, చిన్నకోడూరు తాలూక, సిద్దిపేట జిల్లా, పి.ఓ. కోడూరు కుర్దు, తెలంగాణ, పిన్: 502276 వద్ద ల్యాండ్ 70 చ.గజాలు, బిల్డింగ్ ఏరియా 342 చ.అడుగులు ఏసిసి, ఇం.నం. 5 17/1 యొక్క మొత్తం విస్తీర్ణం. తూర్పు- చంద్రయ్య ఇల్లు, పడమర- రోడ్డు, దక్షిణం- దత్తాత్రేయ ఇల్లు, ఉత్తరం- నాగభూషణం యొక్క ఓపెన్ ప్లేస్ | 25-04-2025 | 28-04-2025 & రూ.201604/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం u/s 13(4)ని MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.

SARFAESI చట్టం యొక్క S- 13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

తేది: 17 మే 2025 ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## చలో ట్యాంక్ బండ్ సెల్యూట్ ఫర్ ఆర్మీ విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

సికింద్రాబాద్, సాక్ష్యం మే 16:
శనివారం సాయంత్రం ఐదు గంటలకు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుండి వివేకానంద విగ్రహం వరకు తిరంగా ర్యాలీ సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడును ఆపరేషన్






సిందూర్ విజయవంతమైన సందర్భంగా ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ, త్రివిధ దళాలకు సెల్యూట్ చేస్తూ వారికి సంఘీభావంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. అలాగే యుద్ధంలో మరణించిన సోల్జర్లకు నివాళులు అర్పించడం జరుగుతుందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన రీతిలో బుద్ధి చెప్పి ప్రపంచ దేశాల మన్ననలను పొందిన మన ఆర్మీ సిబ్బందికి నడిపించిన మహా నాయకుడు నరేంద్ర మోడీకి అభినందనలు తెలియజేస్తూ సికింద్రాబాద్ హైదరాబాద్ భారత పౌరులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు జి.భరత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బీజేవైఎం అధ్యక్షుడు శివాజీ, శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం చిలకలుగూడ, సీతాఫల్మండి, ఉస్మానియా యూనివర్సిటీ సికింద్రాబాద్ తదితర ప్రాంతాలలో పర్యటించి చలో ట్యాంక్ బండ్ సెల్యూట్ ఫర్ ఆర్మీ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని వాకర్స్ కు, యువకులకు, క్రీడాకారులకు పలువురికి ప్రత్యక్షంగా కరపత్రాలు ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భారత్ గౌడ్, మేకల సారంగపాణి, శివాజీ మాట్లాడుతూ తిరంగా ర్యాలీ చలో ట్యాంక్ బండ్ కార్యక్రమాన్ని సంఘీభావంగా అన్ని వర్గాల ప్రజలు యువత మహిళలు పలు సంఘాలు కార్మికులు స్వచ్ఛంద సంస్థల వారు కాలనీ అసోసియేషన్స్ వారు అపార్ట్మెంట్లలో నివసించేవారు కళాకారులు దేశభక్తులందరూ పాల్గొని దేశ రక్షణలో మేము సైతం సిద్ధమని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గిరి,అంబల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్,, బోండ ఉపేందర్ ,స్థానిక బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

### ఈ విద్యా సంవత్సరం ప్రణాళిక బద్ధంగా గణాత్మక విద్య

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 16 మే:
గణితం, సోషల్ , ఇంగ్లీష్ సబ్జెక్టుల ప్రాథమిక స్థాయి నుంచే గుణాత్మక విద్యా బోధన విద్యార్థినీ విద్యార్థులకు అందించే మెలుకువలపై శు



క్రవారం జిల్లా కేంద్రంలో డైట్ కాలేజీ లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించబడుతున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవిద్యాసంవత్సరం ప్రాథమిక స్థాయి నుంచే అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అనుభవజ్ఞులైన జిల్లా రిసోర్స్ పర్సన్స్ తో ఉపాధ్యాయులకు నిరంతర వృత్తిపరమైన బోధన అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. పిల్లలు ఎలా నేర్చుకుంటారో ఉపాధ్యాయులు తెలుసుకోవడం చాలా ముఖ్యం అని అన్నారు.మరియు విద్యా వ్యవస్థలో నిరంతరం మార్పులతో, నేర్చుకోవడంలో వారికి సహాయపడటానికి లేదా అభ్యాసాన్ని ప్రోత్సహించడానికి మరియు తరగతి గదులలో వారి విద్యార్థుల ఆసక్తిని అభ్యాసకుడికి సజావుగా సేవలు అందించడానికి ఉపయోగపడుతుందని , తమను తాము సన్నద్ధం చేసుకోవడానికి ఉపాధ్యాయులకు నిరంతర మెరుగుదల అవసరంహాఅని చెప్పారు. సబ్జెక్టుల వారీగా సాంఘిక శాస్త్రం, ఇంగ్లీష్ , గణితం విషయాలలో రిసోర్స్ పర్సన్స్ ద్వారా ఉపాధ్యాయులకు గుణాత్మక శిక్షణ మూడు విడతలలో ఉంటుందని తెలిపారు. మొదటి విడతలో గణితం ఇంగ్లీష్ సాంఘిక శాస్త్రం, అనంతరం తెలుగు, హిందీ, సైన్స్ సబ్జెక్టులో ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తామన్నారు . అంతకుముందు జిల్లా కలెక్టర్ విద్యా బోధన సామర్థ్యాలపై ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, రిసోర్స్ పర్సన్స్, తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
చేర్యాల పట్టణ కేంద్రంలోని వరుణ్ వైష్ గార్డెన్ లో శుక్రవారం రోజున



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త దంతూరి అజయ్ గౌడ్, అక్షిత ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు అందించిన జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణ పై అవగాహన కలిగి ఉండాలి: పిహెచ్ సీ డాక్టర్ జ్యోతి

ఖానాపురం మే16 (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా ఖానాపురం ప్రాథమిక



ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 16వ తేదీ న జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవంగా పాటించడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం డెంగ్యూ కేసుల సంఖ్య పెరుగుతున్నందున ఈ ఆరోగ్య దినోత్సవం రోజున డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన పెంచడం దోమలను నివారించడం మరియు అనారోగ్య సమస్యల పట్ల అవగాహన కల్పించడం ముఖ్యఉద్దేశ్యమని తెలిపారు. డెంగ్యూ జ్వరం వ్యాప్తిని నియంత్రించడంలో డెంగ్యూ లక్షణాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఈరోజు ఒక ప్రత్యేకత అని అన్నారు. పెరుగుతున్న డెంగ్యూ జ్వరాలపై భారత ప్రభుత్వం ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ జాతీయ డెంగ్యూ దినోత్సవం ప్రారంభించింది. ఈరోజు ప్రతి సంవత్సరం ప్రజలకు డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం మరియు డెంగ్యూ చికిత్స త్వరగా పొందేలా ప్రోత్సహించడం దోమల నివారణ చర్యలు చేపట్టడం లక్ష్యంగా పెట్టుకొని అవగాహన కార్యక్రమాలు ప్రతి ఏటా చేస్తారని తెలిపారు. డెంగ్యూ వ్యాధి వైరస్ వల్ల వస్తుందని ఇది దోమలు కుట్టడం ద్వారా వస్తుందని అధిక జ్వరం తీవ్రమైన నొప్పి కీళ్ల మరియు కండరం నొప్పి చర్మంపై దద్దుర్లు కండ్ల వెనుక నొప్పి అంతర్గత రక్తస్రావం దీని యొక్క ముఖ్య లక్షణాలని వివరించారు. ఈ లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని స్వీయ వైద్యం పనికిరాదని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, పరిసరలో నీరు నిల్వ నిల్వ ఉండకుండా చూడడం,



దోమతెరలు వాడడం దుస్తులు పూర్తిగా కప్పి ఉంచడం ద్వారా ఈ వ్యాధి నుండి కాపాడుకోవచ్చు అని తెలిపారు. ముఖ్యంగా వచ్చే వర్షాకాలంలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ఈ సందర్భంగా కోరారు. ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య , హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి , దేవిక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ రాజయ్య , లీలా సబ్ యూనిట్ ఆఫీసర్ నంద,నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని ,సబితా ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి ,హెల్త్ అసిస్టెంట్స్ గొడిశాల భాస్కర్ , బద్రు నాయక్ ,సునీత, జ్యోతి , మేరీ,వినోద,రజిత భార్గవి ఆశాలు విజయ,సంధ్య,సబిత, రఫీనా సునీత, శాంత, భవాని శారద తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 16 మే:
యాసంగి సీజన్ లో రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి. ఎస్. చౌహాన్ లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లిఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు తో కలిసి జిల్లా కలెక్టర్ ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 57 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ, 70 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తుందని, వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓపీఎంఎస్ లో నమోదు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందన్నారు. రానున్న 15 రోజులు ఎంతో కీలకమని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్ లను సరిపడా అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్ లు, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాల్లో అవసరమైతే ఇంటర్మీడియరీ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని మంత్రి, జిల్లాల కలెక్టర్లకు సూచించారు. జనవరి 26, 2025 తరువాత రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీ-సేవా కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలనను పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి



వెల్లడించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిత్యం కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. తదనంతరం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ. 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన నకిలీలను, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళల ఆత్మగౌరవ ఘటన పై స్పందించిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్ .దామోదర్

**దళితుల ఇంటికీ తాళాలు " ఘటన " పై స్పందించిన "పోలీస్ యంత్రాంగం..!**

**అగ్రవర్ణాలకు - దళిత కుటుంబ ఆర్థిక తగదాలతో ఇంటికీ తాళం వేసిన వైనం..?**

**గ్రామంలో లా ఆండ్ ఆర్డర్ తో అదుపులోకి తీసుకున్న యర్రగొండపాలెం పోలీసులు..!**

**దళిత కుటుంబాన్నికీ అండగా నిల్చున్న " విశ్రాంత అడిషినల్ డి.జి.పి.బాబురావు**

**ముఖ్య భూమిక పోషించిన పీ.ఏ.యఫ్ వ్యవస్థాపకులు " పులుగుజ్జు.సురేష్ "**

**సుదీర్ఘంగా శ్రమించిన సి.ఐ.ప్రభాకరరావు,యస్ .ఐ చౌడయ్య**

**స్పందించిన యస్ సి,యస్ .టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నాయకులు బూదాల గురవయ్య, ఆదిమూలపు**

**అనిల్ రాజు లూకా**

ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం:
దళితుల ఇంటికి తాళాలు వేసిన అగ్రవర్ణాల అధిపత్యం అనే ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకెళ్తే ప్రకాశంజిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో గల సర్వయపాలెం గ్రామంలో గల దళితవాడలో మురికిపూడి దేవకరుణ,విక్టోరియా అని ఇద్దరు ఒకే ఇంటి కోడలు.ఈనెల 13వ తేదీన సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇద్దరు కోడళ్ళు ఇంట్లో పిల్లలకు అన్నం తినిపించుకుంటూ, టీవీ చూస్తున్న సమయంలో ఒక్కసారిగా అదే గ్రామానికి చెందిన నలుగురు అగ్రవర్ణాల వ్యక్తులు మూకుమ్మడిగా కర్రలతో ఇంట్లోనే సామాగ్రిని,అడ్డు వచ్చిన మహిళల పై కూడా దాడులకు తెగబడ్డారు. అంతటి తాగకుండా ఇంట్లో భయాందోళనకు గురైన దళిత బిడ్డలను బయటకు లాక్కొచ్చి మరి దళితుల ఇంటికి అగ్రవర్ణాల వారే తాళాలు వేసిన దుర్ఘటన చోటు చేసుకోవడంతో..అదే సమయానికి ఈ యొక్క దళిత కుటుంబంలో మగవారు లేకపోవడంతో దళిత ఆడబిడ్డలు భయంతో వణుకుతూ పక్క ఊర్లో బంధువుల వద్దకు పరుగులు తీశారు.ఈ ఉదంతానికి అసలు కారణం.గతంలో జరిగిన ఆర్థిక అపరమైన విషయాలే కారణంగా



తెలుస్తుంది.ఏది ఏమైనాప్పటికీ దళిత బిడ్డల బంధువులు,కుల పెద్దలు స్థానిక అగ్రవర్ణాల వద్దకు స్వయంగా వెళ్లి సద్ది చెప్పినప్పటికీ ఇంటికి వేసిన తాళాలు తీయడం జరగదని తెగేసి చెప్పడంతో.. ఏమి చేయాలో అర్థం కాక..ఇలా మూడు రోజులు గడిచినప్పటికీ చివరికి దళితుల ఇంటికి తాళాల ఘటన సివిల్ రైట్స్ ఇంట్రాక్టివ్ ఇంటర్నేషనల్ జాతీయ అధ్యక్షులు విశ్రాంత అదనపు డీజీపీ కే బాబురావు వద్దకు ఈ యొక్క దుర్ఘటనలను పీపుల్స్ యాక్షన్ ఫోరం ఆఫ్ ఇండియా " పులుగుజ్జు.సురేష్ " ద్వారా సమాచారం చేర్చడంతో తక్షణమే స్పందించిన విశ్రాంత అదనపు డీజీపీ కే బాబురావు ప్రకాశంజిల్లా యస్ .పి ఏ.ఆర్ .దామోదర్ కు హుటాహుటిన చరవాణి ద్వారా సంబంధిత పోలీస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడంతో మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు,ఎర్రగొండపాలెం సీ.ఐ.ప్రభాకరరావు,ఎస్సై చౌడయ్య లు సంఘటన స్థలానికి చేరుకొని పునర్ పరిశీలించి గ్రామంలోని అగ్రవర్ణాల వ్యక్తులతో,దళిత వాడలోని దళితుల కుటుంబాల పెద్దలతో సుదీర్ఘంగా మాట్లాడి అవసరమైన రీతిలో కౌన్సిలింగ్ ఇచ్చి జఠినమైన గ్రామ సమస్యను ఎంతో చాకచక్యంగా సర్దుబాటు చేసి లా అండ్ ఆర్డర్ పై గౌరవాన్ని పెంచారు.ఈ ఘటన పై చరవాణి ద్వారా సాక్ష్యం ప్రతినిధి విశ్రాంత అదనపు డీజీపీ కే బాబురావుతో తీసుకున్న వివరాల నేపథ్యంలో ఆయన మాట్లాడిన వైనంలో భారతదేశంలో దళితుల పై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు,అలాగే మహిళలకు రక్షణ కరువైందన్నారు.ఇప్పటికైనా దళితవాడల్లో పిల్లలను చదువుల పట్ల ఆసక్తి కనపరిచేలా చదివిస్తే చదువు అనేది దళిత బిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెడుతుందంటూ ఆయన ఘంటా పదంగా తెలిపారు.స్పందించిన ప్రతి ఒక్కరికి బాధిత దళిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా పూర్తి చేయాలి

### బిసి సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే.16 (సాక్ష్యం న్యూస్):
రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా పూర్తి చేయాలని బి.సి. సంక్షేమ శాఖ అధికారి ఎం.నరసింహస్వామి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బి.సి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ దేశి రామ్ నాయక్, ఎల్.డి.యం సత్యనారాయణ మూర్తి లతో కలిసి రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల యొక్క పరిశీలనపై మహబూబాబాద్ వార్డ్ ఆఫీసర్లతో , మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారి నుండి హార్డ్ కాపీలు రాని యెడల వారికి ఫోన్ చేసి కాపీలు త్వరగా వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా బ్యాంకుల నుండి సిబిల్ వెరిఫికేషన్ నివేదికలను త్వరగా తీసుకొని వచ్చి మీకు ఇచ్చిన టార్గెట్లను త్వరితగతిన పూర్తి చేయాలని వార్డ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వార్డ్ ఆఫీసర్లు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## సమాజంతో భాగస్వామ్యమై డెంగ్యూ ను నివారించాలి

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 16 మే:
శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్, ల్యాబ్ టెక్ని టెక్నీషియన్స్ తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ గురించి అవగాహన పెంచడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తొలిసారిగా 2010 మే 16



నుండి జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని ప్రారంభించారని వర్షాకాలంలో డెంగ్యూ కేసులు ప్రజలకు ప్రభలే ఆస్కారం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించ డా.నీకి ఈ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు . డెంగ్యూ వ్యాధిపై జిల్లాలో ప్రజలను అప్రమత్తం చేస్తూ పరిసరాల పరిశుభ్రత అవగాహన కల్పించాలని తెలిపారు. డెంగ్యూ మరియు ఇతర కీటక జనిత వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా జూన్ నెల నుండి ప్రణాళికలు సిద్ధం చేసుకుని అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు , వైద్య సిబ్బంది పనిచేయాలన్నారు.డెంగ్యూ లక్షణాలు ఉన్నటైతే మీ దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, జిల్లా ఆసుపత్రికి వెళ్ళి తగిన వైద్య పరీక్షలు చేసుకుని చికిత్స చేయించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు డెంగ్యూ జ్వరం రాకుండా ఈ జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలి మరియు దోమల నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు- తీసుకోవాలన్నారు. ప్రతి మంగళ, శుక్రవారం డ్రైడే గా, పొడి దినముగా పాటించి నీటి నిలువలు అన్ని శుభ్రపరిచి, ఆరబెట్టి తిరిగి నింపుకోవాలి దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకుందాం- డెంగ్యూని నివారిద్దాం. అని అన్నారు.మాత శిశు మరణాలు తగ్గించేందుకు విశేష కృషి చేయాలని చెప్పారు. అనంతరం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ వాల్ పోస్టర్స్ ను కలెక్టర్ ఆవిష్కరించారు కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా ఆసుపత్రి సూపరెడ్డెంట్ డాక్టర్ సునీత, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డిప్యూటీ డీఎంహెచ్వోలు సృజన, జ్ఞానేశ్వర్, డి.సిహెచ్వోలు డాక్టర్ శివ దయాల్ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి శ్రీ గురు పీఠం అవ్వనా పత్రిక అందజేత!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబ దేవాలయం మరియు శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్





ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, ఆహ్వాన పత్రికను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా కోరారు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తప్పకుండా ప్రతిష్ట మహోత్సవానికి వస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం తాజా మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి నీ వారి నివాసంలో గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ మరియు గురు పీఠం సేవా సభ్యులు హనుమంతు, మరియు సాయికిరణ్ న్యాయవాదులు రాజేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మదన్ రెడ్డిని కలిశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. జూన్ 5వ తేదీన జరిగే శ్రీ షిరిడి సాయిబాబా మరియు దత్తాత్రేయ దేవాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి రావాల్సిందిగా తాజా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కి అవ్వనా పత్రిక అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తాజా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమానికి తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సభ్యులు రాజా రమణ గౌడ్, సికింద్రా పూర్ మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి. తదితరులు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## జనగామలో నెట్ బాల్ స్టేట్ లెవల్ టోర్నమెంట్ ప్రారంభం

ముఖ్యఅతిధిగా పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్ :
జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట వద్ద శుక్రవారం నెట్ వాలబాల్ స్టేట్ లెవల్ టోర్నమెంట్ చాంపియన్‌షిప్ %-% 2025 ప్రారంబత్సవ కార్య క్రమానికి ముఖ్యఅతిధిగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా గారు మాట్లాడుతూ. టోర్నమెంట్‌కు అనేక జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. క్రీడలుయువతకు దిశానిర్దేశకంగా నిలవాలి. ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలే మార్గం. యువతలకు ముందుకు సాగాలంటే కోకో వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనాలి ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలి

### కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలి
### కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలి
### రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 16 (సాక్ష్యం న్యూస్):
శుక్రవారం హైదరాబాద్ డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావులు యాసంగి ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్ల కొనుగోలు విషయంలో ప్రతి రైతు ఇబ్బందిపడకుండా, నష్టపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తుందని, ఇప్పటికే ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉ ందని, ఇంకా రానున్న పది పదిహేను రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని ఈ మధ్యలో అనుకోని వర్షాల వల్ల, అధిక ఉష్ణోగ్రతల వల్ల రైతులకు ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు త్వరగా తరలించేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అదే విధంగా వర్షాలు పడుతున్నందున వడ్ల కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటలలో రైతుల ఖాతాలలో జమ చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సన్న వడ్లకు బోనస్ ను అందజేస్తుందని అన్నారు. కొన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రచురితమైన వార్తలపై ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తూ తప్పుడు వార్తలపై స్పందించి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె.వీరాబ్రహ్మచారి, సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ గత సీజన్ తో పోలీస్తే ఈ సారి కొనుగోలు నాలుగింతలు పెరిగిందన్నారు. అందుకు తగినట్లుగా జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 1 లక్షా 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, సుమారు 1 లక్షా 03 వేల ధాన్యాన్ని మిల్లులకు తరలించామని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రత్యేకంగా అధికారులు నియమించి రవాణా తదితర ఏర్పాట్లపై పకడ్బందీ చర్యలు తీసుకున్నామని నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఎక్కడ జాప్యం లేకుండా ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఎ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేష్వర్లు, డిఎస్ఓ ప్రేం కుమార్, డిఎంసివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, డి.ఎ.ఓ విజయ నిర్మల, డిహెచ్ఓ మరియన్న, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### పార్టీలో కష్టపడ్డ వారందరికీ తగిన ప్రాధాన్యత కల్పిస్తాం.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు కాంగ్రెస్ పార్టీదే

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:





వి ఆర్ గార్డెన్లో నిర్వహించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణ సన్నాహక సమావేశం శుక్రవారం రోజున జరగగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా.గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వరంగల్ డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ జిల్లా పరిశీలకులు మేడి రవిచంద్ర సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే స్థానిక సంస్థల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా మరియు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించడం జరిగింది.. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీకి అపూర్వమైన చరిత్ర ఉంది అని, పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తల, గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటామని, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు, పార్టీ గెలుపులో భాగస్వామ్యం అయినా ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలుగా కాపాడుకుంటామని తెలిపారు, స్థానికంగా పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, క్రియాశీల కార్యకర్తల చేర్చుట, బూత్ స్థాయి కమిటీల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని నేతలు సూచించారు, నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిట్మెంట్ తో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహించండి అనీ,రాబోయే స్థానిక సంస్థలో గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని, ఎల్లప్పుడూ ప్రజలలో ఉంటూ, సర్వే ఆధారంగా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను నియమిస్తామని అన్నారు. బ్లాక్ మండల, వార్డు, గ్రామ, అధ్యక్షుడు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు, పార్టీలో సమైక్యత, కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. కార్యకర్తలు పార్టీకి వెన్నెముకగా నిలవాలనే ఆకాంక్షతో, భవిష్యత్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,మండల పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినెటర్లు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పాలకొండ భూ దందా వెనుక బడా నేత హస్తం ...

**భూమి తక్కువ అమ్మింది ఎక్కువ...**

**తప్పుడు రికార్డులు ... రిజిస్ట్రేషన్ లు చేసిన ఘనులు**

**గత పాలకుల ఘనకార్యం వెలుగులోకి..**

**ధరణి సాంకేతిక లోపం సాకుగా చూపి కోట్ల విలువైన భూమిని కాజేశారు..**

**అసలు సూత్రధారులు రెవెన్యూ అధికారులే...**

**మెజిస్టీరియల్ విచారణ చేస్తే మరిన్ని భాగోతాలు వెలుగులోకి...**

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 16:
మహబూబ్ నగర్ నూతన కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న పాలకొండ శివారు భూముల దందాలో బీబీ పలు అక్రమాలు చోటు చేసుకున్నాయి. గత పాలకుల హయాంలో అప్పటి బడా నేత అండదండలతోనే పెద్ద ఎత్తున భూ దందా జరిగినట్లు తెలుస్తుంది. రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకున్న రియల్టర్లు అక్రమార్కులు వివిధ పద్ధతుల్లో ఈ దందా నడిపించారు. వాస్తవానికి ఉన్న భూమి కన్నా ఎక్కువ భూమి అమ్మి ప్రజలను మోసం చేశారు. ఇందులో రెవెన్యూ అధికారులు కీలక పాత్ర పోషించారు. ధరణి పోర్టల్ సాంకేతిక కారణాలు సాకుగా చూపుతూ గతంలో అమ్ముకున్న భూములు మళ్ళీ రికార్డులలో చూపి మళ్లీ వేరే వారికి విక్రయించడం ద్వారా పెద్ద ఎత్తున లావాదేవీలు జరిగినట్లు ప్రజలు అనుమానిస్తున్నారు. మహబూబ్ నగర్ అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ స్థాయి అధికారి ఒకరు అక్రమార్కులతో చేతులు కలిపి నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే
గత ప్రభుత్వ హయంలో భూములకు ధరలు ఆకాశాన్ని అంటాయి. వేల రూపాయలలో ఉన్న భూములు ఏకంగా లక్షలలో కోట్ల రూపాయల లో పెరగడం తో అంతే వేగం తో భూ బకాసురులు అక్రమ వ్యాపారస్తులు పెరిగి పోయారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ తో భూ రికార్డుల లో తారు మారు జరిగి, ఎప్పుడో అమ్ముకున్న భూములు మళ్ళీ రికార్డులలో చూయించడంతో గతం లో భూమి అమ్ముకున్న వారు కూడా మళ్లీ



తెర పైకి వచ్చి భూ దందా చేసి నేడు కేసుల్లో ఇరుక్కున్నారు. వారు వారికి సహకరించిన మధ్యవర్తులు రెవెన్యూ అధికారులు సహితం ఈ కేసులలో ఉ ండటం కొసమెరుపు. దీంతో గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ తో నాయకులు అధికారులు ఏకమై తప్పుడు పనులు చేసుకుంటూ పోయారు నేడు కేసులు ఎదుర్కొంటున్నారు.
నూతన కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 272 భూములకు ధరణి లో రికార్డులు తారుమారు చేసారు. ఈ తతంగం వెనక అప్పటి డిప్యూటీ తాసిల్దార్ హస్తం ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అర్బన్ తాహసిల్దార్ కార్యాలయం రెవిన్యూ రికార్డులలో ధరణి భూ అక్రమాల దందా అప్పటి ప్రభుత్వ పెద్దల సహకారంతో జరిగినట్లు తెలుస్తుంది. రియల్ వ్యాపారంలో బాగంగా కొనుగోలుదారులు ప్లాట్లు చేసి అమ్మిన భూమికి రెవిన్యూ అధికారులు రికార్డులు సృష్టించి నకిలీపట్టా భూములుగా మార్చారు. నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించి మరొకరి పేరుపై ధరణిలో రికార్డు మార్పులు చేసినట్లు స్పష్టమవుతుంది, ధరణి పోర్టల్ సాంకేతిక లోపాలను ఆసరా చేసుకుని కోట్లు రూపాయల విలువైన భూముల యాజమాన్య హక్కులను అక్రమంగా మార్చిడి చేశారని తెలుస్తుంది . ఈ విషయం లో అప్పటి అర్బన్ తాహసిల్దారు పార్థసారధి, డిప్యూటీ తాసిల్దార్ పై ఎన్నో ఆరోపణలు వచ్చాయి. పాలమూరుకు చెందిన ఓ వ్యక్తి సమాచార హక్కు చట్టం కింద పూర్తి వివరాలు తీసుకొని అర్బన్ తాహసిల్దార్ చేసిన అవినీతి రికార్డులపై పోరాటం చేస్తున్నారు. మహబూబ్ నగర్ అర్బన్ మండల పరిధిలో ఉన్న పాలకొండ నూతన కలెక్టరేట్ ఎదురుగా ఉన్న భూమి సర్వేనెంబర్ 272లో పాలకొండలో కర్నూలుకు చెందిన చంద్రమౌళీశ్వర్ , సత్యనారాయణ ఇద్దరు కలిసి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 2975 /1988 , ద్వారా 7 ఎకరాల 30 గుంటల భూమి, సర్వేనెంబర్ 272లో శ్రీరాములు మూడు ఎకరాల భూమిని కొనుగోలు చేశారు, ఈ సర్వే నెంబరులో మొత్తం ఎక్స్టెంట్ 15 ఎకరాల 20 గుంటల గాను అర్బన్ తాసిల్దార్ పార్థసారథి అలాగే ఉ న్నతాధికారులను మచ్చిక చేసుకుని లేని భూములను ఉన్నట్లు ధరణి రికార్డులో 272/1 లో భూములు ఉన్నట్లు నకిలీ రికార్డులు సృష్టించారు, 2795/1988 భూమి 72 అఫ్ 1989 అనే డాక్యుమెంటు ద్వారా తల్లమ్ సత్యనారాయణ తన వాటా భూమి జి పి ఏ పాలాది చంద్రమౌళీశ్వర్ కు ఇచ్చి ఉ న్నాడు , మల్లి పాలాది చంద్రమౌళీశ్వర్ బ్రతికి ఉండగానే తల్లమ్ సత్యనారాయణ 11954 / 2020 , 05-09-2020 నాడు మళ్ళి రెండోసారి జి పి ఏ షేక్ ఖాజా హుస్సేన్ గారికి 3 ఎకరాల భూమి జి పి ఏ ఇచ్చాడు .అంతేకాక పసుపుల గోపాల్ అనే వ్యక్తితో కుమ్మక్కై 3 ఎకరాల భూమి 10-11-2020 నాడు ,



11/2020 ధరణి ద్వారా పసుపుల గోపాల్ అనే వ్యక్తి కి అమ్మినాడు. ఈ పసుపుల గోపాల్ అనే వ్యక్తి 2. 20 ఎకరాల భూమి శాలి నాయక్ అనే వ్యక్తికీ 12-11-2020 నాడు అమ్మినాడు శాలి నాయక్ అనే వ్యక్తి అనే వ్యక్తి 2. 20 ఎకరాల భూమి అతీయ బేగం అనే మహిళకు 07-08-2023 నాడు అమ్మినాడు, ఈ అన్ని డాక్యూమెంట్లకు లింక్ డాక్యూమెంట్లు గా 2795/1988 ను చూపిస్తూ , అందరు కుమ్మక్కై, అదే భూమిని పాలమూరు పట్టణానికి చెందిన మరో ఇద్దరు పసుపుల గోపాలకృష్ణ, మాలే శ్రీనివాస్ గౌడ్ లు ఇద్దరు కలిసి గతంలో జి పి ఏ రిజిస్ట్రేషన్ చేసిన పట్టాదారు సత్యనారాయణ ల దగ్గర డాక్యుమెంట్ నెంబర్ 11/2020 మూడు ఎకరాల భూమిని కొనుగోలు చేసి ధరణిలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు, ఈ భారీ భూ దందా వెనక కొందరు పెద్దల హస్తం ఉ ండడంతో ఈ భూములను 2020 సంవత్సరంలో శాలి నాయక్ కు డాక్యుమెంట్ నెంబర్ 20/2020 రెండు ఎకరాల 20 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేశారు, డాక్యుమెంట్ నెంబర్ 495/2023లో రెండు ఎకరాల 20 గుంటల భూమి అతియా బేగం శాలి నాయక్ నుండి కొనుగోలు చేశారు, ప్రస్తుతం 276 సర్వే నెంబర్లు పసుపుల గోపాలకృష్ణ, మాలే శ్రీనివాస్ గౌడ్ లు ఇద్దరు కలిసి 1.32 ఎకరాలలో చేసిన అక్రమంగా ఎక్కువ ప్లాటులు చేసి పొజిషన్ ప్లాట్లను మాత్రం 272 సర్వే నెంబర్లు పొజిషన్ చూపించడంతో కొందరు ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు, పసుపుల గోపాలకృష్ణ, మాలే శ్రీనివాస్ గౌడ్ లు ఇద్దరు కలిసి చేసిన 1.32 ఎకరాలకు ఏకంగా 9657 గజాలు విచిత్రంగా ఇంత భూమి ఎలా వచ్చిందని స్థానిక ఓ పార్టీ నాయకుడు మహబూబ్ నగరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం కొసమెరుపు .ఈ ఫిర్యాదుపై



పోలీసులు విచారణ చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం ఇలా లేని భూములను ఉన్నట్టు రెవెన్యూ అధికారులు రికార్డులు తారుమారు మార్చేసి ధరణి లో పట్టాలు ఇవ్వడంతో ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు లబోదిబోమంటున్నారు, పాలమూరు పట్టణానికి చెందిన ఓ పార్టీ నాయకుడు ఈ భూమిని గతంలో చంద్రమౌళీశ్వర్ వారసులతో ఒప్పందాలు కుదిరించుకున్నారు, ఈ వ్యవహారంపై ఆయన నకిలీ పట్టాదారులపై ఆయన రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎఫైఆర్ నెంబర్ 719/2024, పసుపుల గోపాలకృష్ణ, ఎఫైఆర్ నెంబర్ 329/2025 మాలేశ్రీనివాస్ గౌడ్ పేర్లపై రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది, నాటి ప్రభుత్వ ధరణి పోర్టల్ ను తీసుకొచ్చి రిజిస్ట్రేషన్ జరిపిన డాక్యుమెంట్లపై విచారణ చేయడానికి ప్రస్తుత ప్రభుత్వం ముందుకెళ్తుంది, భూభారతి పోర్టల్ రికార్డులో ధరణి రికార్డులను చేర్చాలంటే ధరణిలో పట్టాలు సరైనవా లేదా..! అనే పరిశీలనలో రికార్డులను రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు,

# అంతర్జాతీయ యోగా డే

**నెలరోజుల పాటు యోగా మంతి**

**మే 21నుంచి జూన్ 21 వరకు కార్యక్రమాలు**

**జూన్ 21న యోగడేకు ప్రధాని రాక**

**అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు**

అమరావతి,మే16(సాక్ష్యం): రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశర చేశారు. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలన్నారు. జూన్ 21న విశాఖలో ప్రధాని మోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం నిర్వహణపై సీఎం




చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నెల రోజుల పాటు- యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. విశాఖలో లక్షల మందితో కలిసి ప్రధాని మోదీ యోగాసనాలు వేస్తారని, ఆర్‌కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహించనున్నట్టు- వెల్లడించారు. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సీఎం అన్నారు. ప్రతి గ్రామంలో యోగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా డే చరిత్రలో నిలిచి పోవాలని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖపట్నం పర్యటనను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రికార్డు సృష్టించేలా విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగాడేకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఏపీవ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు- యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. విశాఖపట్నంలో లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగాసనాలు చేస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆర్కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహిస్తున్నట్లు- ప్రకటించారు. యోగా డే అనంతరం కూడా ఏపీలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సూచించారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగాడే కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు

# దేశంలోకి ఉగ్రవాదులు అడుగిడితే..అదే చివరి రోజు

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గుణపాఠం చెప్పాం

## విజయవాడ తిరంగా ర్యాలీలో సిఎం చంద్రబాబు

## పాక్ తీరుతో భారత్ ప్రశాంతంగా ఉండలేకపోతోంది: పవన్

విజయవాడ,మే16(సాక్ష్యం): తీవ్రవాదం రూపంలో ఎవరూ దేశంలో అడుగుపెట్టినా వారికదే చివరిరోజు అవుతందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. జాతి పునర్నిర్మాణంలో అందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతమాత కీర్తి ప్రతాపాన్ని చాటుతూ తిరంగా ర్యాలీ చేపట్టామని చంద్రబాబునాయుడు తెలిపారు. విజయవాడలో శుక్రవారం భారీ తిరంగా ర్యాలీ జరిగింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద తిరంగా ర్యాలీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఉ ప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, కార్యకర్తలు, విజయవాడ నగరవాసులు భారీగా పాల్గొన్నారు. జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీకి నగరవాసులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలకు దేశం సిద్ధమని ప్రపంచంలోని ఉగ్రవాదులకు హెచ్చరిక కావాలని సీఎం చంద్రబాబు అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశంలో పాకిస్థాన్ వల్ల ఎప్పుడు ప్రశాంతత చూడలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతుంటే పాకిస్థాన్ చూసి



ఓర్వలేక పోతుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత ప్రశాంతంగా ఉ న్నామంటే బోర్డర్‌లో దేశాన్ని కాపాడుతున్న సైనికులతోనేనని తెలిపారు. దేశం కోసం పోరాడిన మురళీనాయక్ లాంటి సైనికులు దేశానికి నిజమైన నాయకులని చెప్పారు. చనిపోతే సైనికుడిగా దేశం కోసం పోరాడిన మురళీ నాయక్‌లాగా చనిపోవాలని అన్నారు. సెలబ్రిటీస్ నుంచి దేశభక్తి ఆశించవద్దని... సినిమా హీరోలంతా దేశాన్ని నడిపేవారు కాదని అన్నారు. వాళ్లంతా ఎంటర్-టైన్ చేసేవాళ్లు మాత్రమేనని చెప్పారు. శాంతి వచనాలు ఇక పని చేయవని అన్నారు. పాకిస్థాన్ వాళ్లు తమ దేశంలోకి వచ్చి కొడితే ... వాళ్ల సరిహద్దు దాటి వారి ఇళ్లల్లోకి వచ్చి తాము కొడతామని పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. భారతదేశానికి తమ ఐక్యమత్యాన్ని చాటేందుకు తిరంగా యాత్రకు ప్రజలు భారీగా తరలి వచ్చారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. 2014 సంవత్సరం నుంచి సమర్ధవంతమైన నాయకత్వం దేశానికి లభించిందని గుర్తుచేశారు. దేశ భద్రతకు ఆటంకం కలిగిస్తే.. ఎదురుదాడి చాలా తీవ్రంగా ఉంటు-ందని హెచ్చరించారు. ఇటీ-వల మన వాళ్లను ఉగ్రవాదులు పొట్టన పెట్టు-కున్న ఘటనకు పాకిస్థాన్‌కు జవాబు ధీటు-గా ఇచ్చామని దగ్గుబాటి పురంధేశ్వరి ఉద్ఘాటించారు. మన పౌరులపై పాకిస్థాన్ దాడులు చేస్తే.. వారి స్థావరాలను ధ్వంసం చేశాం. సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశప్రజలకు రక్షణ వలయంగా నిలబడుతున్న సైనికులకు, ప్రధాని మోదీకి సంఘీభావంగా ఈ తిరంగా యాత్ర చేపట్టాం. ఈ యాత్రకు అందరూ స్వచ్ఛందంగా వచ్చారు. మన రాష్ట్రానికి చెందిన ముద్దుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో ధీ-టైన సమాధానం ఇచ్చారు. ఉగ్రవాదం .. చర్చలు సమాంతరంగా వెళ్లలేవు.. ఉ గ్రవాదం .. వాణిజ్యం సమాంతరంగా వెళ్లకూడదని మోదీ స్పష్టంగా చెప్పారు. నీరు, రక్తం కూడా సమాంతరంగా పారలేవనే ధృడమైన అభిప్రాయాలను ప్రధాని మోదీ సందేశాన్ని పొరుగు దేశానికి ఇచ్చారు.

పాకిస్థాన్ నేడు తోకముడిచి మన ప్రభుత్వానికి సింధూ జలాలను వదలాలని లేఖ రాసింది. మన దేశం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటు-న్న నేపథ్యంలో సైనికులకు అండగా ఉంటూ మన ప్రజలంతా సంఘీభావం తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తితో సైనికులకు, మోదీకి ప్రజలంతా అండగా ఉండాలని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.

# పాక్ పరిస్థితే ఎపికి దాపురిస్తోంది

## ఏడాదిగా ప్రభుత్వ హనీమూన్ ముగిసింది: మాజీమంత్రి బొత్స సత్యనారాయణ


విజయనగర్ం,మే16(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా.. పాకిస్తాన్ అయిపోతుంది అంటూ మాజీ మంత్రి, వైసీపీ



ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.. సంపద సృష్టిస్తామని అన్నారు కదా.. ఇప్పుడు ఏమి అయ్యిందని ప్రశ్నించారు.. ఇక, వరి ధాన్యం సేకరించడంలో ప్రభుత్వం ఫెయిల్ అని ఫైర్ అయ్యారు.. ఏడాదిగా ప్రభుత్వం హనిమూన్ చేసింది.. ఇచ్చిన ఒక మాట కూడ నిలబెట్టు-కోలేదు.. సూపర్ సిక్స్ ఏం అయ్యిందని నిలదీశారు.. అయితే, ప్రతి పక్షంగా ప్రభుత్వం మెడలు వంచి ఒత్తిడి తెస్తాం అన్నారు.. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించకపోవడానికి మీరు ఎవరు? 40 శాతం ప్రజలు మాకు ఓటు వేశారన్నారు.. మరోవైపు.. ఎక్కడ చూసిన అవినీతి కనిపిస్తుంది.. రైతుల సమస్యల పట్ల వైసీపీ క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తుంది.. జగన్ కూడా రైతులు దగ్గరకు వస్తారు.. ఆక్వా ,పొగాకు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు. జూన్‌లోపు మండల స్థాయి, జులై లోపు మండల స్థాయి కమిటీలు ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నాం.. జూన్ 1 నుంచి 50 రోజులు లోపు ఐదు జిల్లా పార్టీ సమావేశాలు ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నాం అన్నారు బొత్స.. ఇక, సీజ్ ద షిప్ అన్నారు.. అదంతా ఆమ్యామ్యా అయిపోయిందా? అని సె-టైర్లు వేశారు.. ఒక్క గింజ కూడా బయటకు వెళ్లదు అన్నారు.. మరి ఏమైంది అని ప్రశ్నించారు. ఇక, ఎకరం 99 పైసలు ఇవ్వడం దేశంలో ఎక్కడైనా ఉందా..?పోలీసులతో ప్రభుత్వాలు నడుపుతానంటే కలకలం జరగదు.. మీరు ఏ విచారణ అయిన చేసుకోండి.. నీతి నిజాయితీగా చేసుకోండి అని సూచించారు.. ధాన్యం కొనుగోలు విషయంలో సివిల్ స్లపై మంత్రి చెప్తున్న మాటలు బూటకం అన్నారు.. జిల్లా నుంచి గెలిచి డిప్యూటీ- సీఎం అవ్వడం పవన్ కల్యాణ్ అదృష్టంగా పేర్కొన్న ఆయన.. పవన్ కల్యాణ్ రైతులు దగ్గరకి రాకపోవడం రైతులు దురదృష్టకరం అన్నారు.. మీ తాబేదారులు కి బకాయిలు ఇచ్చుకో మాకు అభ్యంతరం లేదు.. కేంద్రంలో మీ ప్రభుత్వమే ఉంది కదా.. చిత్త శుద్ధి లేదా? అని నిలదీశారు.. సో కాల్డ్ కేంద్ర మంత్రి ఉద్దానం కి ఏమి చేశాడు? అని ప్రశ్నించారు. సీపీఎస్ రద్దు అన్నారు.. ఏం అయ్యింది.. ఉద్యోగులు ప్రభుత్వాన్ని అడుగుతున్నారు అని వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే బొత్స సత్యనారాయణ..

## వల్లభనేని వంశీపై మరో కేసు

విజయవాడ,మే16(సాక్ష్యం): వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై మరో కేసు నమోదైంది. గన్నవరం నియోజకవర్గంలో అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని వంశీపై కేసు నమోదైంది. మైనింగ్ ఏడీ గన్నవరం పోలీసు స్టేషన్‌లో వంశీపై పిర్యాదు చేశారు. అక్రమ తవ్వకాలపై నివేదికను ఆయన పోలీసులకు అందించారు. 2019-2024 సమయంలో వంశీ, ఆయన వర్గం అక్రమాలపై పాల్పడినట్టు- నివేదికలో పేర్కొన్నారు. 100 కోట్ల పైన అక్రమాలకు పాల్పడ్డారని వంశీపై మైనింగ్ ఏడీ ఫిర్యాదు చేశారు. మైనింగ్ ఏడీ ఫిర్యాదు మేరకు



గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. వంశీ సహా 8 మందిపై కేసు నమోదైంది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ ఇప్పటికే విజయవాడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈరోజు బెయిల్ పిటిషన్‌పై విజయవాడ కోర్టులో తీర్పు రానుంది. ఈ కేసులో బెయిల్ వచ్చినా.. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో నూజివీడు మేజిస్ట్రేట్ కోర్టు రిమాండ్ విధిస్తే వంశీకి మరలా జైలు తప్పదు. ఇది చాలదన్నట్టు- నేడు మరో కేసు నమోదయింది. ప్రస్తుతం వంశీపై మూడు కేసులు ఉన్నాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి, నకిలీ ఇళ్ల పట్టాల కేసు, అక్రమ మైనింగ్ కేసులు ఆయనపై ఉన్నాయి.

# మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

## లిక్కర్ స్కామ్‌లో ఇద్దరు పెద్దల అరెస్ట్

విజయవాడ,మే16(సాక్ష్యం): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్‌లు కొనసాగుతోన్నాయి. తాజాగా ఈ కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితోపాటు- మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిని సిట్ అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వీరిద్దరిని అరెస్ట్ చేసినట్లు సిట్ అధికారులు అధికారింగా ప్రకటించారు. వరుసగా మూడు రోజుల పాటు వీరిని సిట్ అధికారులు విచారించి... అనంతరం




అరెస్ట్ చేశారు. మరోవైపు మందస్తు బెయిల్ కోసం వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశారు. వీరి పిటిషను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడంతో.. వీరి అరెస్ట్ అనివార్యమైంది. ఈ క్రమంలో వైకాపా హయాం నాటి మద్యం కుంభకోణం కేసులో ఒకేసారి రెండు పెద్ద వికెట్లు- పడ్డాయి. సుదీర్ఘ విచారణ తర్వాత నాటి సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. 3 రోజుల పాటు- ప్రశ్నించిన సిట్ బృందం మద్యం కేసులో వీరి పాత్రపై స్పష్టత తీసుకున్న తర్వాత ఇద్దరినీ అరెస్టు చేసినట్టు సాయంత్రం ప్రకటించింది. ఉదయం నుంచి 9గంటల పాటు- ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ విచారించింది. వీరిద్దరూ ఏ31, ఏ32 నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు 3 రోజులుగా విచారించారు. వైకాపా హయాంలో జరిగిన వేల కోట్ల మద్యం కుంభకోణంలో.. నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది. ఈ కేసులో ఏ 33 నిందితుడుగా ఉన్న గోవిందప్ప మంగళవారం అరెస్టయిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి సుప్రీం ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేసింది. పిటిషనర్లకు వ్యతిరేకంగా అన్ని సాక్ష్యాలు ఉన్నాయని తెలిపింది. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని పేర్కొంది. వీరికి గతంలో ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ తీర్పును ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం విచారణ జరిపింది. ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు- అవుతుందని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పింది. రెగ్యులర్ బెయిల్‌కు అ÷-లపై చేస్తే నిబంధనలు, మెరిట్స్ ప్రకారం హైకోర్టు, ట్రయల్ కోర్టులు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

## అవినీతి నేతలకు చిప్పకూడు తప్పదు

### జగన్ సహా పెద్దిరెడ్డి, రోజాలు జైలు కెళ్లాల్సిందే

### మంత్రి రాంప్రసాద్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

చిత్తూరు,మే16(సాక్ష్యం): ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారంతా జైలుకు పోతారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గత ఐదేళ్లు రాష్ట్రంలో ఉండే భూములు మొత్తం దోచుకున్నారని అన్నారు. త్వరలోనే వైఎస్ జగన్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్కే రోజా సహా అంతా జైలుకు వెళ్లవలసిన వారునని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తప్పులు చేసిన పంది కొక్కులన్నీ ఇప్పుడు బయటకు వస్తున్నాయని విమర్శించారు. పెద్దిరెడ్డి అడవిని ఆక్రమించుకొని గెస్ట్ హౌస్‌లు కట్టుకున్నారు, రోడ్లు వేసుకున్నారని మండిపడ్డారు. రోజా డైలాగులు సినిమాలో పనికి వస్తాయని, రాజకీయాల్లో కాదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి విమర్శించారు. చిత్తూరులో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... 'త్వరలోనే వైఎస్ జగన్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్కే రోజా సహా అవినీతి చేసిన అందరూ జైలుకు పోతారని అన్నారు. గత ఐదేళ్లు రాష్ట్రంలో ఉండే భూములు మొత్తం దోచుకున్నారని, గత ప్రభుత్వ హయాంలో తప్పులు చేసిన పంది కొక్కులన్నీ ఇప్పుడు బయటకు వస్తున్నాయి. పెద్దిరెడ్డి అడవిని ఆక్రమించుకొని గెస్ట్ హౌస్‌లు కట్టు-కున్నారు, రోడ్లు వేసుకున్నారు అటవీ భూఅక్రమ జరిగింది కాబట్టి అందరి మీద కేసులు నమోదు చేశాం. తప్పు చేసిన వారికి వయసుతో సంబంధం ఏం ఉ ంది?. 60 ఏళ్లు దాటాయి కాబట్టి.. తప్పు చేసినా, అవినీతి చేసినా వదిలేయాలా?. తప్పులు చేశారు కాబట్టే 10 గంటలు, 15 గంటలు కాదు.. ఎన్ని గంటలైనా విచారిస్తారు' అని అన్నారు. 75 ఏళ్ల చంద్రబాబు నాయుడుపై ఒక దొంగ కేసు పెట్టి 50 రోజులు జైల్లో పెట్టింది వైసీపీనే కదా?. మేము ఏమీ రోడ్డు మీద పోయో వారిని ఎవరినీ విచారించలేదు. ఆర్కే రోజా డైలాగులు సినిమాలో పనికి వస్తాయి, రాజకీయాల్లో అస్సలు పనికిరావు. సినిమా డైలాగులు చెప్పి చెప్పి రోజా నలబై వేల ఓట్లతో ఓడిపోయింది. మీరు చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సిందే' అని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వైసీపీ నేతలపై వరుస కేసులు నమోదవుతున్న విషయం తెలిసిందే.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

విజయనగరం,మే 16(సాక్ష్యం): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన విజయనగరం జిల్లా డెంకాడ మండలం మోదవలసలో చోటు-చేసుకుంది.. వివరాలలోకి వెళితే.. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోదవలస జాతీయ రహదారిపై గొర్లె సురేష్, రావాడ వెంకట్రావు అనే ఇద్దరు యువకులు బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో యువకులిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు యువకుల మృతదేహాలను పోస్ట్ మార్టమ్ నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## రక్షణ బలగాలకు ఆత్మస్థయిర్యం

### ఆలయాల్లో పూజలు..సర్వమత ప్రార్థనలు

### జనసేనాని పవన్ కళ్యాణ్ వెల్లడి

అమరావతి,మే16(సాక్ష్యం): జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉ గ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అన్నారు. సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్



మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ఠ షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉ గ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## దివ్యాంగులకు కేంద్ర గుర్తింపు కార్డులు

### అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశం

అమరావతి,మే16(సాక్ష్యం): దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అందులో భాగంగా రాష్ట్రంలో దివ్యాంగులకు గుర్తింపు కార్డుల జారీకి అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమంపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సదరం సర్టిఫికెట్లు, వయోవృద్ధుల హెల్త్ స్కీమ్ పై చర్చించారు. గ్రామ సచివాలయాలు, మీసేవ కేంద్రాలతో పాటు- మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం స్లాట్ బుకింగ్‌కి చర్యలు చేపట్టాలన్నారు. ఇక, స్లాట్ బుకింగ్ చేసుకున్న రోజు నుంచి నెల రోజుల లోపు సదరం సర్టిఫికెట్లు- ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సుదూర ప్రాంతాలు, గిరిజన తండాల నుంచి వచ్చే దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా సదరం క్యాంపులు నిర్వహించాలని.. దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.. ఈ గుర్తింపు కార్డులో అంగవైకల్య శాతం, దివ్యాంగుల వివరాలు ఉంటాయి. గుర్తింపు కార్డులు తయారీ, జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.. 70 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ ఃఓఆ౯ వందన స్కీమ్ ద్వారా రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## లివర్ క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం చేసిన విస్సు ట్రస్ట్ చైర్మన్ బంగారు తాతారావు



**బోయిన్పల్లి మే 16 (సాక్ష్యం న్యూస్)** వినాయక్ నగర్ డివిజన్, వినాయక్ నగర్ వీధి నెంబరు 28కి చెందిన మారోజు సోమరాజు లివర్ క్యాన్సర్ బాధపడుతున్నాడు విషయం తెలుసుకున్న విస్సు ట్రస్ట్ చైర్మన్ బంగారు తాతారావు మందుల ఖర్చుకు రూ.41,000 చెక్కును మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు బోయిన్పల్లిలో లివర్ క్యాన్సర్ పేషెంట్ మారోజు సోమరాజుకు మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మల్కాజ్గిరి మండలాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు బంగారు మల్లేష్ ఆచారి, ట్రస్ట్ సభ్యులు, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు భాష పల్లి రమేష్ చారి, మల్కాజ్గిరి మండల కోశాధికారి అనంత%శీ% శ్రవణ్ కుమార్, మారోజు సుకుమార్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, గోపాల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ చెక్ పోస్టును సందర్శించిన ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్




**ఖానాపురం మే16 (సాక్ష్యం న్యూస్ ) :** బక్రీద్ సందర్భంగా గోవుల అక్రమ తరలింపును అడ్డుకోవాడానికి వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రం లోని గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ సందర్శించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు అంశాలపై సూచనలు చేశారు. జూన్ 7న బక్రీద్ పండుగ సందర్భంగా గోవధ జరగకుండా, కబేళాలకు గోవుల తరలింపు నిర్మూలించడానికి ఖానాపురం మండల కేంద్రంలోని గ్రామ శివారు లో ఎస్ ఐ సిహెచ్ రఘుపతి అద్వర్యంలో పోలీస్ చెక్ పోస్టును ఏర్పాటు చేశారు.

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌ను కలిసిన మర్కస్ కమిటీ



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను శు క్రవారం ఆర్మూర్ మర్కస్ కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్మూర్ పట్టణంలో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరైన ఆయనను ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డిఆధ్వర్యంలో మర్కస్ కమిటీ అధ్యక్షులుఅబ్దుల్ఆజిమ్,కార్యదర్శి మున్ని లు కలిసి శాలువతో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడ్డ మర్కస్ కమిటీ నాయకులు తమ సమస్యలను విన్నవించగా మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆర్మూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ లత అయ్యప్ప శ్రీనివాస్, వైస్ చైర్మన్ మున్ను, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పలువివాహమహొత్సవాలకు హాజరైన
## నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలోని శు క్రవారం రోజున పలు మండలాల్లో నిర్వహించబడిన వివాహ మహొత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను వారు స్వయంగా ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖశాంతులతో కొనసాగాలని శు భాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకల్లో పాల్గొనడం ద్వారా ప్రజల మధ్య అనుబంధం పెరిగేలా చూసే తన విధిగా భావిస్తున్నట్టు వారు తెలిపారు. ఒక్కొక్క కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలసి, వారి సంతోషాలను పంచుకోవడం తనకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని వారు అన్నారు. వివాహం అనేది జీవితంలో ఎంతో పవిత్రమైన క్షణమని, దాన్ని సమర్థవంతంగా జరుపుకోవడం ప్రతి కుటుంబానికీ గౌరవమైన విషయమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని వధూవరులను అభినందించారు. నియోజకవర్గ ప్రజలతో నిత్యం సాన్నిహిత్యాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో ఈ తరహా కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతోందని వారు స్పష్టం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మన గంగం నరసింహారెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ నియోజకవర్గం నర్మేట మండలంలోని బోమ్మాకూరు గ్రామానికి చెందిన పోలేపాక ప్రసాద్ గారి చెల్లెలు గారి వివాహం నర్మేట టౌన్ కే స ర్ పంక్షన్ హాల్లో శుక్రవారం రోజున జరిగిన వివాహానికి హాజరై అక్షింతలతో ఆశీర్వాదించిన జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి నర్మేట మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మినారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, సిద్దలగుట్ట డైరెక్టర్ బిక్షపతి మండల, జిల్లా సహాయ కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, ఎస్టీ సేల్ జిల్లా ఉపాధ్యక్షుడు భానోత్ బాల్ సింగ్ నాయక్, మండల కార్యదర్శి అంగోత్ రవి,మైసయ్య, జనార్దన్,చందర్, తుంగా యాదగిరి, తదితరులు పాల్గొని అక్షింతలతో ఆశీర్వాదించడం జరిగింది.

**(బచ్చన్నపేట)**

బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతల సిద్ధారెడ్డి కుమార్తె భ్రమరాంబ పంక్షన్ హాలులో జరిగిన వివాహంలో ముఖ్య అతిథిగా హాజరై అక్షింతలతో ఆశీర్వాదించిన కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి , మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ అరవింద్, సంజీవరెడ్డి మరియు తదితరులు పాల్గొని అక్షింతలతో ఆశీర్వాదించడం జరిగింది.

## సఖి కేంద్రాల సేవలపై మహిళలకు అవగాహన




**నెక్కొండ, మే16 ( సాక్ష్యం న్యూస్) :** మహిళలు స్వీయ రక్షణ, హక్కుల పట్ల చైతన్యం, సమస్య ఎదురైనప్పుడు తగిన మార్గాలను ఎంచుకునే ధైర్యం మహిళల్లో పెంపొందించడమే సఖి కేంద్రాల ప్రధాన లక్ష్యమని సఖి సెంటర్ కేర్ టేకర్లు తిరుమల, స్వప్న అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే సఖి సెంటర్ సేవలపై నెక్కొండ మండలంలోని గొల్లపల్లిలో గ్రామ సంఘం మహిళలు జాతీయ ఉ పాధి హామీ పథకం కూలీలకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, బాలికలు హింస, అన్యాయాలను ఎదుర్కోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఖి కేంద్రాలను ఏర్పాటు చేశాయన్నారు. సఖీ కేంద్రాలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని ఉచితంగా కౌన్సిలింగ్, పోలీస్ సహాయం, న్యాయ సేవలు, వైద్య సేవలు తాత్కాలిక వసతి సైతం మహిళలు బాలికలకు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవసర సమయాల్లో మహిళలు 181 కు కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేసే అవకాశం ఉ ంటుందన్నారు. వృద్ధుల కోసం 14567 కు పిల్లల కోసం 1098 ద్వారా సేవలు అందుబాటులో ఉ ంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో సిసి శారద వివోఏ సదానంద చారి ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్ స్వామి గ్రామ సంఘం ప్రతినిధులు మహిళలు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం!

ఎంఈఓ బుచ్చ నాయక్!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము 2022 నుండి 2027 వరకు ఉ ల్లాస్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుంది. అని మండల విద్యాధికారి బుచ్చా నాయక్ తెలిపారు. శివంపేట మండలంలోని వి ఏ ఓ, సిసికాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు సిఆర్పీలు, ఏపీఎం తో కలిసి మండల విద్యాధికారి ఆధ్వర్యంలో సమావేశము ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశం 15 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య నిరక్షరాశులను గుర్తించి వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దడమే ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. దీనికి సంబంధించిన విధి విధానాలు విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ వారికి తెలియజేశారు.గుర్తించిన నిరక్షరాశులను వెంటనే ఉల్లాస్ యాప్ లో అప్లోడ్ చేయవలసిందిగా ఎంఈఓ బుచ్చనాయక్ తెలియజేశారు.

## బృందావన్ కాలనీలో జరుగుతున్న పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



**అల్వాల్ సర్కిల్ మే 16 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ సర్కిల్ వెంకటపురం డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలోని ఓపెన్ నలా లో జరుగుచున్న చెత్తను తొలగించి నాలాను శుభ్రం చేసే పనులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ కాలనీలో పర్యటించి జరుగుతున్న పనులను పర్యవేక్షించి నాలా శుభ్రతను వర్షాకాలం ప్రారంభమయ్యే లోగా ముగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డి.ఈ. ఈ. ప్రశాంతి, ఎ.ఇ. అరుణ్ , వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, నవీన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 16 (సాక్ష్యం న్యూస్)** బాటసారుల తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మరిపెడ ఎస్సై బి అంజమ్మ అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఇందిరానగర్ సెంటర్లో ఒలివల ప్రార్థనా గోపురం పాస్టర్ డాక్టర్ దేవరాజ్ ఆధ్వర్యంలో చలవేంద్రాన్ని ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు వివిధ పనుల నిమిత్తం మరిపెడకు వస్తుంటారన్నారు. ఈ నేపథ్యంలో ఎండలు విపరీతంగా ఉన్నందున వారి దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఎం స్వామి, పాస్టర్లు దేవ సాయం బాబురావు, పాస్టర్ ఏసు పాదం వీరన్న, పాల్ పాస్టర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన పూజారి వీరయ్య కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం మంచూప్పుల గ్రామం మున్నూరు కాపు ముద్దుబిడ్డ పూజారి వీరయ్య గారు, యొక్క శాంతి చేకూర్చాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జనగాం జిల్లా అధ్యక్షులు పోగుల సారంగపాణి గారు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శ వీరమల్ల రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరుగా విజయ్ మరియు పాలకుర్తి మున్నూరు కాపు అధ్యక్షులు కుమారస్వామి రాష్ట్ర యువజన సీనియర్ నాయకులు వీరమల్ల శ్రీకాంత్ సీనియర్ నాయకులు రవి మంచూపుల్ల మున్నూరుకాపు అధ్యక్షులు పూజారి బుచ్చయ్య మరియు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు కంటి పరీక్షలు



**రాజంపేట మే 16 (సాక్ష్యం న్యూస్)** రాజంపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) వైద్య బృందం ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి సమస్యలు గుర్తించిన పిల్లలకు చుక్కల మందు అందజేయడంతో పాటు, అవసరమైన వారిని మరింత చికిత్స కోసం రిఫరల్ చేశారని వైద్య బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ హరీష్, డాక్టర్ దివ్యభారతి, సహాయ వైద్య సిబ్బంది నీరజ, స్వప్న, ఔషధ నిపుణులు మరియు కంటి వైద్య నిపుణులు రవీందర్ పటేల్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం.. దోమల వ్యాప్తిని అరికడుదాం..

– డాక్టర్ గుగులోతు రవి




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 16 (సాక్ష్యం న్యూస్)** దోమల వ్యాప్తిని అరికట్టి డెంగ్యూ వ్యాధిని సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రవి పేర్కొన్నారు డెంగ్యూ డే సందర్భంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మరిపెడ పట్టణం కార్గిల్ సెంటర్ మరియు బస్టాండ్ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడారు. ఆర్థోవైరస్ తరగతికి చెందిన నాలుగు రకాల డెంగ్యూ వైరస్ ల వల్ల ఈ వ్యాధి సోకుతుందన్నారు.ఇది మనిషి నుండి మనిషికి ఏడిస్ ఈజిప్టై దోమలద్వారా సంక్రమిస్తుందన్నారు.ఈ జాతి దోమ పైన నల్లని, తెల్లని చారలు ఉ ండుటవలన దీనిని టైగర్ దోమ అనికూడా పిలుస్తారన్నారు. ఈ దోమలు ఇంటిలోపల, ఆవరణలో ఉండి,పగటిపూట మాత్రమే కుడతాయన్నారు.ఇవి ఎక్కువ దూరం (400 మీటర్లు) ఎగరలేవని, అన్ని రకాల దోమలకంటే ఈ దోమ చాలా బరువైనదగా ఉ ంటుందన్నారు.డెంగ్యూ వైరస్ తో ప్రభావం అయిన దోమలోనే కాకుండా దోమ గుడ్లలో కూడా ఈ వైరస్ ఉంటుందన్నారు.కాబట్టి త్వరితగతిన ఎక్కువ మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉ ంటుందన్నారు. ఈ దోమ మంచినీటి నిల్వలలో మాత్రమే గుడ్లు పెడుతుందని,ఈ వైరస్ వలన ఒకటి కంటే ఎక్కువసార్లు కూడా డెంగీ రావచ్చన్నారు. వ్యాధి లక్షణాలు ముఖ్యంగా ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి,విపరీతమైన కండరాలు,కీళ్ళ నొప్పులు కళ్ళు నొప్పులు, కంటి కదలిక తగ్గటం, నొప్పి,ఒక్కొక్కసారి శరీరంలో ఎర్రటి దద్దుర్లు ఏర్పడుతాయన్నారు. చిగుళ్ళ నుండి రక్తస్రావం అధిక దాహం, నోరు ఎండిపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. డెంగీ వ్యాధి మూడు రకాలుగా బయటపడవచ్చు.. డెంగీ జ్వరం డెంగీ హెమరేజ్ జ్వరం డెంగీ షాక్ సిండ్రోమ్ గా వెల్లడి అవుతుందన్నారు. నివారణ చర్యలు ముఖ్యం గా ఇంటిలోపల, ఇంటి ఆవరణలో ఎక్కడా మూతలేకుండా కొద్దిగా నీళ్ళుకూడా నిల్వ ఉ ండకూడదన్నారు ఉదాహరణకు పూలకుండీల క్రింద, పెంకులు, కొబ్బరిబోండాలు, రుబ్బురోళ్ళు, పనికిరాని వస్తువులు, పాతటైర్లు, తాగి పడేసిన టీ కప్పులు, సీసాలు, , నీటి ట్యాంకులు, సంప్ లు, కూలర్లు, నీటి గుంటలుల్లో ఈ దోమ ఉత్పత్తి అవుతుందన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలని వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపెర్వైసోర్స్ కృష్ణ, ఆచార్యులు, సుదర్శన్, లక్ష్మి కుమారి, మాధవి, పల్లె దవాఖాన సిబ్బంది సాయి శ్రీ, సిరి, సతీష్, ఝాన్సీ, తరణి, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, నర్సయ్య, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముగిసిన పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమం





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 16 (సాక్ష్యం న్యూస్)** రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి సమాచార భాగస్వామిగా ఉండుటకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామంలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు గ్రామములో పనిచేస్తున్న గ్రామస్థాయి ఉద్యోగులకు ఒక సమాచార భాగస్వామిగా ఉండి గ్రామంలో అమలవుతున్న పథకాలన్నీ అమలుపరచడానికి కోసం పంచాయతీ కార్యదర్శి భాగస్వామిగా వ్యవహరించి ఒక పారదర్శకమైన పాలన అందించడానికి కోసం శిక్షణ ఇవ్వడం జరిగింది అలాగే స్నేహ పూర్వక పిల్లల గ్రామంలో మార్చటానికి కోసం చిన్న పిల్లల మనుగడ విద్య అభివృద్ధి భాగస్వామ్యం రక్షణ వంటి అంశాలపై కేంద్రీకరిస్తూ ఆ గ్రామము పిల్లల స్నేహపూర్వక గ్రామంగా మార్చుటకు శిక్షణ ఇవ్వడం జరిగింది అలాగే, పిల్లలపై జరుగుతున్న హింసలపై పిల్లలపై ఉన్న చట్టాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమము ముగింపులో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ శిక్షణ పొందిన పంచాయతీ కార్యదర్శులకు మరి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ ద్వారా జారీ కాబడిన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయటం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి శిక్షణ ఇచ్చిన వి డి విఅశోక్ కుమార్ (రిటైర్డ్ ఎంపీడీవో), మీర్జా మునవర్ బేగ్ మండల పంచాయతీ అధికారి డోర్నకల్ ,డి మురహరి రావు , రిటైర్డ్ ఎంపీడీవో డిఎల్పిఓ కనకదుర్గ మహబూబాబాద్ , డి ఎల్ పి ఓ తొర్రూర్ పుల్లారావు పాల్గొన్నారు.

## పలు నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





**జనగామ జిల్లా మే 16 (సాక్ష్యం న్యూస్)** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జూకంటి కిష్టయ్య కుమారుడు హరిబాబు వివాహ వేడుకలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జనగామ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి. నర్మెట్ట మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్మల చంద్రమౌళి కుమార్తె స్రవంతి వివాహ వేడుకలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జనగామ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆద్వర్యంలో ప్రభుత్వవిప్

## డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్‌కు వినతిపత్రం అందజేసిన కురవి, సీరోలు మండల జర్నలిస్టులు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 16 (సాక్ష్యం న్యూస్)** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటిస్థలంతోపాటు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, రాజీవ్ యువవికాస్ పథకంలో అవకాశం కల్పించాలని కోరుతూ మరిపెడలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ..అంశంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన జర్నలిస్టులందరికీ సంక్షేమపథకాలు అందేలా చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్, దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కో- కన్వీనర్ బేతమల్ల సహదేవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూర్ణచందర్ రావు, కురవి మండల ఉపాధ్యక్షులు గండమాల రోశయ్య, సీరోలు మండల ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న, కోశాధికారి చల్ల వేణు,జర్నలిస్ట్ నాయకులు పొన్న బోయిన వెంకన్న, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిర సౌరగిరి వికాసంతో గిరిజన రైతులకు ఆర్థిక స్వావలంబన

- ఇందిర సౌరగిరి జల వికాస పథకం పైలట్ ప్రాజెక్టు ప్రారంభానికి ముమ్మర ఏర్పాట్లు
- గిరిజన రైతులకు సౌర నీటిపారుదలతో సుస్థిర సాగు - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్







**నాగర్ కర్నూల్ మే 16 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి చేపట్టుతున్న సౌర గిరి జలా వికాసం పథకం తో గిరిజన రైతులకు ఆర్థిక స్వలంబన లభిస్తుందని జిల్లా కలెక్టర్ పదవ సంతోష్ పేర్కొన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామం లో ఇందిర సౌరగిరి జల వికాసం పథకానికి పైలట్ ప్రాజెక్టు ప్రారంభ పనులు వేగవంతం చేయాలని శుక్రవారం అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అటవీ హక్కుల చట్టం ఆర్‌ఓఎఫ్‌ఆర్ కింద భూమి హక్కులు కలిగి ఉన్న గిరిజన రైతుల ఆర్థిక మరియు జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం, అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మే 18 న ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారని, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. ఇందిర సౌరగిరి జల వికాస పథకం ద్వారా రాష్ట్రంలోని 2.10 లక్షల మంది గిరిజన రైతుల భూములకు విద్యుత్, సాగునీటి సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. మాచారం గ్రామంలో పైలట్ ప్రాజెక్టు ద్వారా ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు కలిగి ఉన్న 27 మంది గిరిజన రైతుల 50 ఎకరాలకు సౌరశక్తితో కూడిన నీటిపారుదల అందించడానికి 16 బోర్లను వేసి స్ప్రింక్లర్ల ద్వారా నీటినందించేందుకు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం గిరిజన రైతుల ఆర్థిక మరియు జీవన ప్రమాణాలను పెంపొందించే ప్రయత్నాలలో భాగంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం ద్వారా అందించిన గిరిజనుల భూముల్లో పళ్ళతోటల పెంపకం, అంతర్గత పంటలు, ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిర సౌరగిరి జల వికాస పథకం ద్వారా గిరిజనులు తమ భూములను సాగు చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని గిరిజనులో గణనీయమైన ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు.ఇందిర సౌరగిరి జల వికాస పథకంలో సౌరశక్తితో నడిచే నీటిపారుదల సౌకర్యం మాత్రమే కాకుండా, బిందు సేద్యం ద్వారా ఉద్యానవన పంటలకు మద్దతుతో నిమ్మ మొక్కలు, బత్తాయి మొక్కలు, మామిడి మొక్కలు, అవకాడ మొక్కలు, కొబ్బరి మొక్కలు, వెదురు మొక్కలను నాటి శాశ్వత దిగుబడి ప్రారంభమయ్యే వరకు ఇతర పంటల ద్వారా మధ్యంతర ఆదాయ మద్దతు కూడా అందించేందుకు ఈ పథకం ద్వారా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలైన అవకాడో, వెదురు, దానిమ్మ డ్రాగన్ ఫ్రూట్ అంజీర్ వంటి పంటలు గిరిజనులు సాగు చేసేందుకు కార్యచరణ రూపొందించుకొని ఉద్యాన శాఖ అధికారులు గిరిజన రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, మన్ననూర్ ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి, డీటీడీవో ఫిరంగి, డీపీవో మోహన్‌రావు, జిల్లా ఉద్యానవన అధికారులు జగన్, లక్ష్మణ్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థాల టెండర్‌లో గోల్ మాల్..?

- గత ఏడాది తో పోలిస్తే.. మున్సిపాలిటీకి తగ్గిన ఆదాయం..!
- గతంలో 8నెలలకు 29 లక్షలు టెండర్ అయితే.. ఈ ఏడాది 12 నెలలకు రూ.15.50 లక్షలేనా..!
- ఆదాయానికి గండిపడుతున్న.. దృష్టి సాధించని అధికారులు..!







**వనపర్తి ప్రతినిధి, మే 16 (సాక్ష్యం న్యూస్)** స్థానిక మున్సిపాలిటీకి ఆశించినంతగా... ఆదాయ వనరులను సమకూర్చడంలో అధికారులు విఫలమయ్యారు అనడంలో ఎలాంటి అతియోశక్తి లేదు. అధికారులు, టెండర్ దారులు మధ్య పరోక్షకంగా చేతులు తడిచాయని బాహాటంగా ఆరోపణలు గుప్పిస్తున్నాయి. చికెన్, చేపలు, మటన్ వ్యర్థాల టెండర్ కు వనపర్తి మున్సిపాలిటీ తో పాటుగా ఇతర మున్సిపాలిటీలలో భారీగా డిమాండ్ ఉంది. చికెన్ వ్యర్థాల టెండర్ ప్రక్రియ వనపర్తి మున్సిపల్‌లో నీరుగారుతుంది. అధికారులు సమన్వయం లేకపోవడంతో.. ఆదాయానికి గండి పడుతుందా..? లేక వాస్తవానికి చికెన్ వ్యర్థాలకు డిమాండ్ తగ్గిందా అనడంలో పలు అనుమానాలకు తావునిస్తోంది.

**గత ఏడాదితో పోలిస్తే...చికెన్ వ్యర్థాల టెండర్ తగ్గింది**

గత ఏడాది చికెన్ చేపల వ్యర్థాల తరలింపు కోసం నిర్వహించిన బహిరంగ వేలంలో కేవలం ఎనిమిది నెలల కాలపరిమితికి ఒక టెండర్దారుడు రూ. 29 లక్షలకు టెండర్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం ఈ ఏడాది 2025-26 సంవత్సరానికి సంబంధించిన బహిరంగ వేలానికి ఎనిమిది మంది టెండర్దారులు పోటీపడ్డారు. వారిలో అత్యధికంగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి వెంకటయ్య అనే టెండర్దారుడు రూ. 15.50 లక్షలకు అత్యధికంగా బహిరంగబలం పాట పాడి చికెన్ వ్యర్థాల తరలింపును చేజిక్కించుకున్నాడు. కానీ ఇది గతంతో పోలిస్తే దాదాపు సగానికి తగ్గింది. ప్రస్తుతం నిర్వహించిన చికెన్ చేపల వ్యర్థాల తరలింపు బహిరంగ వేలం 12 నెలలకు నిర్వహించారు. అది కూడా ఇంత తక్కువగా వేలం దక్కడం వెనుక టెండర్ దారులు ఒక రింగు గా ఏర్పడ్డారేమో అనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతాం...ఏ.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, వనపర్తి. 2025-26 సంవత్సరానికి సంబంధించిన చికెన్ చేపల వ్యర్థాల తరలింపు టెండర్ ప్రక్రియ విషయాన్ని కలెక్టర్ కు నివేదిస్తాం. కలెక్టర్ ఆదేశాల అనుసారంగా టెండర్ అప్పగిస్తాం. లేదంటే రద్దుచేసి తదుపరి చర్యలను చేపడతాం.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి - హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు
- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి






**కామారెడ్డి మే 16 (సాక్ష్యం న్యూస్)** యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై శుక్రవారం జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు.భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తలపై స్పందించాలని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగ్ లు, టార్పాలిన్ కవర్లు అందుబాటు లో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. 2025, జనవరి 26 తర్వాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని, కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని, మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి నిర్దేశించిన మేర వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు సమస్య రాకుండా చూసుకోవాలని, రవాణా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతిపై మీడియాకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియ జేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర క్రింద చెల్లించామని అన్నారు.గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, 2024-25 రబీలో 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోక పోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు ఏర్పాటు, టార్పాలిన్ లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఆకాల వర్షాల కారణంగా ప్రతి కొనుగోలు కేంద్రం లో టార్పాలిన్ లను రైతులకు ఇచ్చేందుకు సిద్ధంగ ఉంచు కోవాలని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యం ను ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు తరలించేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. వార్తా పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఏరోజు కారోజు రిజాయిండర్ లను పంపించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి కష్టం కలుగకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, రైతుల సంఖ్య, చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు పత్రిక ప్రకటనలు జారీచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్, డిపిఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# కేకేఆర్, ఆర్సీబీ మ్యాచ్‌కు సైతం వర్షం అడ్డంకి

## సంక్లిష్టం కానున్న కేకేఆర్ ప్లే ఆఫ్ అవకాశాలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లోని 58వ మ్యాచ్ శనివారం, మే 17న రాత్రి 7:30 గంటలకు జరగనుంది. బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగనుంది. ఆర్సీబీ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 2వ స్థానంలో ఉండగా.. మరో విజయంతో ప్లేఆఫ్ స్థానాన్ని దక్కించుకోవాలని ఆర్సీబీ భావిస్తోంది. అదే సమయంలో ఆరవ స్థానంలో ఉన్న కేకేఆర్ ఇంకా ప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే తరువత మ్యాచ్ లో తప్పనిసరిగా విజయం సాధించాలి. కానీ ప్రతికూల వాతావరణం కేకేఆర్ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. గురువారం బెంగళూరు నగరంలో భారీ వర్షం కురిసింది. తాజా వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం, శనివారం సైతం వర్షం కురిసే అవకాశం ఉంది. ఇదివరకే వర్షం కారణంగా కేకేఆర్ ఆడాల్సిన ఓ మ్యాచ్ రద్దు అయింది. వర్షం కారణంగా శనివారం జరగాల్సిన కేకేఆర్ %జం% ఆర్సీబీ మ్యాచ్ కనుక రద్దు అయితే, రెండు జట్లకు ఒక్కో పాయింట్ లభిస్తుంది. ఆర్సీబీ ఆ ఒక్క పాయింట్‌తో ప్లేఆఫ్ అర్హత సాధించనుంది. మరోవైపు వర్షం కేకేఆర్ ప్లే ఆఫ్ అవకాశాలను తుడిచిపెట్టినట్లే. కోల్‌కతా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 14 లీగ్ దశ మ్యాచ్‌లలో 12 మ్యాచ్‌లు ఆడి, 5 గెలిచింది, 6 ఓడింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. వారికి ఖాతాలో ప్రస్తుతం 13 పాయింట్లు ఉన్నాయి. 2 లీగ్ దశ మ్యాచ్‌లు (మే 17న ఆ, మే 25న ఎస్ఆర్‌హెచ్‌తో) మిగిలి ఉన్నాయి.

రేపు కేకేఆర్, ఆర్సీబీ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయితే మ్యాచ్ నుంచి లభించే ఒక్క పాయింట్ వారిని 14కి తీసుకువెళు తుంది. అది టాప్ ఫోర్ ఫినిష్‌కు సరిపోదు. కనుక కేకేఆర్ ప్లేఆఫ్ ఆశలు సజీవంగా నిలవాలంటే కనీసం 16 పాయింట్లకు దాటాలి. అప్పుడు కనీసం చివరి వరకు ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడి కేకేఆర్ ప్లే ఆఫ్ ఆశలు ఉంటాయి. 16 పాయింట్లు పొందడానికి లీగ్ చివరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంటుంది. ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్‌లపై విజయం సాధిస్తేనే కోల్‌కతాకు ప్లే ఆఫ్ ఆశలు ఇంకా మిగిలి ఉంటాయి. ఒగా, ఐపీఎల్ లీగ్ దశలో కనీసం 16 పాయింట్లు సాధించిన జట్లకు ప్లేఆఫ్స్‌లో స్థానం దక్కుతోంది. అయితే 16 పాయింట్లు దక్కినా సరైన రన్ రేట్ లేకపోతే ఆ జట్టు ఇంటి దారి పట్టనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ శనివారం రాత్రి రాయల్ చాలెంజర్స్ బెంగళూరును ఓడించగలిగితే, వారు కీలకమైన 2 పాయింట్లను సాధిస్తారు. పాయింట్స్ టేబుల్‌లో 15 పాయింట్లకు చేరతారు. అయితే, ప్లేఆఫ్స్‌కు చేరుకోవడానికి కేకేఆర్ కచ్చితంగా మిగిలిన 2 మ్యాచ్ లలో ఆర్సీబీ, సన్‌రైజర్స్ లపై విజయం సాధించక తప్పదు. అప్పుడు డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ లీగ్ దశను 17 పాయింట్లతో ముగించి ప్లే ఆఫ్ ఆశలను సీజవంగా నిలుపుకుంటుంది. భారత్ మరియు పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 ఒక వారం పాటు నిలిపివేయబడింది. ఈ టోర్నమెంట్ ఇప్పుడు మే 17 నుండి ఆర్సీబీ %జం% కేకేఆర్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది.

# ఆర్‌సీబీ మహిళల జట్టు ఒక టైటిల్ గెలిచింది

## త్వరలోనే పురుషుల జట్టు కూడా టైటిల్ అందుకుంటుంది ఆర్‌సీబీ జట్టు కెప్టెన్ రజత్ పటీదార్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి ఒక్క ఐపీఎల్ ట్రోఫీ లేదని, ఈ సారి గెలుస్తారా? అన్న ప్రశ్నకు ఆ జట్టు కెప్టెన్ రజత్ పటీదార్ ఆగ్రహానికి గురయ్యాడు. ఆర్‌సీబీకి ట్రోఫీ లేదని ఎవరూ అనలేరని, తమ మహిళల జట్టు ఒక టైటిల్ గెలిచిందని చెప్పాడు. త్వరలోనే పురుషుల జట్టు కూడా టైటిల్ అందుకుంటుందని ధీమా వ్యక్తం చేశాడు. ప్రముఖ క్రికెట్ హోస్ట్ మయంతి లాంగర్‌తో జరిగిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో



రజత్ పటీదార్ ఈ వ్యాఖ్యలు చేశాడు.'మాకు ఒక ట్రోఫీ ఉంది. మా మహిళల జట్టు టైటిల్ గెలిచింది. వాళ్ల విజయం ఆదర్శం. మాకు ట్రోఫీ లేదని ఎవరూ అనలేరు. నేను కెప్టెన్ అయిన తర్వాతే ఆర్‌సీబీ ఎంత పెద్ద ఫ్రాంచైజీ అనే విషయం తెలిసిందే. నాకు కూడా ఆర్‌సీబీ అంటే చాలా ఇష్టం ఉండేది. విరాట్ భాయ్, ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ కారణంగానే నేను ఐపీఎల్ చూడటం స్టార్ట్ చేశాను. వారిని టీవీలో చూస్తూ నేను కూడా జీవితంలో ఒక్కసారైనా ఆర్‌సీబీకి ఆడాలనుకునేవాడిని.'అని తెలిపాడు.ఆర్‌సీబీ జట్టులోకి తాను రిప్లేస్‌మెంట్ ఆటగాడిగా రావాలనుకోలేదని, బ్యాకప్ ప్లేయర్‌గా బెంచ్‌పై కూర్చోవడం తనకు నచ్చదని తెలిపాడు. వేలంలో ఆర్‌సీబీ కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు చెప్పుకొచ్చాడు. 'ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు నిన్ను తీసుకుంటాం. రెడీగా ఉండని ఆర్‌సీబీ ఫ్రాంచైజీ నుంచి మెసేజ్ వచ్చింది. కానీ మెగా ఆక్షన్‌లో నన్ను ఆర్‌సీబీ కొనుగోలు చేయలేదు. దాంతో తీవ్ర కోపం వచ్చింది. బాధగా అనిపించింది. ఆ తర్వాత లవ్నిత్ సిసోడియా గాయపడటంతో నన్ను రీప్లేస్‌మెంట్‌గా తీసుకున్నారు.నిజం చెప్పాలంటే రీప్లేస్‌మెంట్‌గా రావడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే అక్కడ నాకు ఆడే అవకాశం రాదని తెలుసు. డగౌట్‌లో కూర్చోవడం నాకు ఎప్పుడూ ఇష్టం ఉండదు' అని రజత్ పటిదార్ చెప్పుకొచ్చాడు. ఆ సీజన్‌లో రీప్లేస్‌మెంట్ ఆటగాడిగా జట్టులోకి వచ్చిన రజత్ పటీదార్ అసాధారణ ప్రదర్శనతో దుమ్మురేపాడు. ఆ తర్వాత జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకొని ఈ సీజన్‌లో సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. 11 మ్యాచ్‌ల్లో 8 విజయాలు సాధించి పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. ప్లే ఆఫ్స్‌కు విజయం దూరంలో నిలిచింది.

# ఐపీఎల్‌కు మిచెల్ స్టార్క్ దూరం..

ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో.. విదేశీ క్రికెటర్లు ఐపీఎల్‌ను వీడి వెళ్లిన విషయం తెలిసిందే. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను అర్ధాంతరంగా ఆపివేయడంతో.. కొందరు విదేశీ ఆటగాళ్లు తమ దేశానికి వెళ్లిపోయారు. అయితే శనివారం నుంచి మళ్లీ మ్యాచ్‌లు పునర్ ప్రారంభంకానున్న నేపథ్యంలో. . కొందరు ఆటగాళ్లు తిరిగి వచ్చేందుకు వెనుకాడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్న స్పీడ్ బౌలర్ మిచెల్ స్టార్క్.. మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు రావడం లేదని స్పష్టం చేశారు. జట్టుతో మళ్లీ కలవడం లేదని ఫ్రాంచైజీలకు స్టార్క్ చెప్పినట్లు సమాచారం ఉన్నది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో మిచెల్ స్టార్క్ ప్రధాన బౌలర్‌గా ఉన్నాడు. ఈ సీజన్‌లో ఆ జట్టు తరపున అతను 11 మ్యాచుల్లో 14 వికెట్లను



తీశాడు. అయితే ఢిల్లీ జట్టు ప్లేఆఫ్స్‌కు వెళ్లాలన్న సంకల్పంతో ఉన్న నేపథ్యంలో స్టార్క్ లేకుండా మిగితా టోర్నీ ఆడడం ఆ జట్టుకు కష్టమే కానున్నది. డీసీ జట్టుకు మళ్లీ ఫా డూప్లిసెస్ జత కలుస్తాడో లేదో ఇంకా స్పష్టంగా తెలియదు. కేవలం లీగ్ దశలో ఆడేందుకు మాత్రమే మళ్లీ జట్టుతో కలవనున్నట్లు ట్రిస్టన్ స్టబ్స్ తెలిపాడు. ఆ తర్వాత వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్లనున్నట్లు అతను పేర్కొన్నాడు. జేక్ ఫ్రేజర్ మెగుర్క్ స్థానంలో ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను డీసీ తీసుకున్ని. జేక్ ఫ్రేజర్ మళ్లీ ఇండియాకు రావడం లేదు. ముస్తఫిజుర్ రెహ్మాన్ కు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నుంచి క్లియరెన్స్ సర్టిఫికేట్ రావాల్సి ఉంది. ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ .. ఆర్సీబీ జట్టుతో జత కలిసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా వెళ్లిన అతను మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు ఇండియా వస్తున్నాడు. ఈ విషయాన్ని అతను కన్ఫర్మ్ చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్స్‌కు అర్హత కోల్పోయినా.. ఆ జట్టు ఆటగాళ్లు పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు వస్తున్నారు. మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఆ క్రికెటర్లు నేరుగా లండన్‌లో జరిగే వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్తారు.



# ఇంగ్లండ్ పర్యటనకు శ్రేయస్ అయ్యర్ దూరం..

ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా 5 టెస్టల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 సైకిల్ ప్రారంభం కానుంది. టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపిక సెలెక్టర్లకు సవాల్‌గా మారింది.కోహ్లీ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడు ఎవరా? అనేది చర్చనీయాంశమైంది. అయితే కోహ్లీ స్థానాన్ని శ్రేయస్ అయ్యర్ మాత్రమే భర్తీ చేయగలడని మాజీ క్రికెటర్లతో పాటు అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసే జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కుతుందని భావిస్తున్నారు. అయితే గతేడాది సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ మధ్యలోనే శ్రేయస్ అయ్యర్‌పై వేటు పడింది. ఫిట్‌నెస్ సమస్యలతో పాటు బ్యాటింగ్ టెక్నిక్‌లో లోపం ఉండటంతో సెలెక్టర్లు జట్టు నుంచి తప్పించారు.మరోసారి ఆ బలహీనతల కారణంగానే ఇంగ్లండ్ పర్యటనకు శ్రేయస్ అయ్యర్ దూరమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా షార్ట్ బాల్స్ ఆడటంలో శ్రేయస్ అయ్యర్ తడబడ్డాడు. దాంతో ప్రతీ జట్టు శ్రేయస్ అయ్యర్ రాగానే షార్ట్ పిచ్ బాల్స్ వేస్తూ అందుకు అనుగుణంగా ఫీల్డ్ సెటప్ చేసి ఫలితం రాబట్టారు. ఈ బలహీనతపై వర్క్ చేసిన శ్రేయస్ అయ్యర్.. దాన్ని బలంగా మార్చుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో షార్ట్ పిచ్ బాల్స్‌ను బౌండరీకి తరలించి పరుగులు రాబట్టాడు. ఐపీఎల్‌లోనూ చెలరేగుతున్నాడు.షార్ట్ పిచ్ బాల్స్ వేసిన బౌలర్లను తనదైన శైలిలో శిక్షిస్తున్నాడు. అయితే వైట్ బాల్ క్రికెట్‌లో రాణించినట్లు.. టెస్ట్ ఫార్మాట్‌లో షార్ట్ పిచ్ బాల్స్‌ను బౌండరీలకు తరలించడం అంత సులువు కాదని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. విదేశీ పిచ్‌లు సహజంగానే బౌన్సీగా ఉంటాయి. ఈ క్రమంలోనే విదేశీ టెస్ట్ సిరీస్‌ల్లో శ్రేయస్ అయ్యర్‌ను ఆడించి రిస్క్ చేసే యోచనలో భారత సెలెక్టర్లు లేరు. సొంతగడ్డపై టెస్ట్ మ్యాచ్‌లు ఆడించిన తర్వాతే.. అతన్న విదేశీ పర్యటలకు ఎంపిక చేసే అవకాశం ఉంది. అయితే గతేడాదిగా దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన శ్రేయస్ అయ్యర్.. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ ఆ ఫామ్ కొనసాగిస్తున్నాడు.

# ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ నుంచి మయాంక్ యాదవ్ ఔట్


లక్నో సూపర్ జెయింట్స్ స్పీడ్ స్టర్ మయాంక్ యాదవ్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. వెన్ను నొప్పి తిరగబెట్టడంతో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ నుంచి ఔటయ్యాడు. నిజానికి గతేడాదిగా గాయాలతో సతమతమవుతున్న మయాంక్.. ఈ ఏడాది ఐపీఎల్లోనే పునరాగమనం చేశాడు. గతేడాది ఐపీఎల్లో 150o వేగంతో టాక్ ఆఫ్ ద టౌన్ గా మారిన మయాంక్.. ఆ సీజన్ లో అదరగొట్టాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు కేవలం 9 టీ20లే ఆడటం గమనార్హం. ఎక్కువగా వెన్ను నొప్పితో తను రిహాబిలిటేషన్ కే పరిమితం అవుతున్నాడు. గతేడాది ఐపీఎల్ తర్వాత బంగ్లాదేశ్ తో సిరీస్ కోసం జాతీయ జట్టులోకి వచ్చాడు. అయితే ఆ తర్వాత వెన్నునొప్పి తిరగబెట్టడంతో మళ్లీ పునరావాసానికే పరిమితం అయ్యాడు. ఇక తాజా ఐపీఎల్లో లక్నో తరపున రెండు మ్యాచ్ లు ఆడిన మయాంక్.. వంద పరుగులిచ్చి, కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశాడు. గాయం కారణంగా మయాంక్ వేగం పడిపోయింది. కనీసం 15 కిమీ తక్కువ స్పీడ్ తో తను బౌలింగ్ చేస్తున్నాడు. అలాగే బౌలింగ్ యాక్షన్ లోనూ మార్పు వచ్చినట్లుగా కనిపిస్తోంది. కేవలం 22 ఏళ్ల వయసులో దూసుకొచ్చిన ఈ యువకెరటం గాయాల కారణంగా వెనుకంజ వేయడంతో విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. బీసీసీఐ భవిష్యత్తు ప్రణాళికల్లో ఉన్న మయాంక్.. తాజా గాయాలతో తను సత్తా చాటాలేక పోతున్నాడు. గతేడాదిగా వేళ్ల మీద లెక్కపెట్టగలిగే మ్యాచ్ లనే తను ఆడాడు. సుదీర్ఘకాలం పునరావాసంలో ఉండటంతోపాటు చికిత్స తర్వాత గాయాలు మళ్లీ తిరగబెట్టడం బీసీసీఐని కలవరపరుస్తోంది. సుదీర్ఘమైన పునరావాసం తీసుకున్న తర్వాత కూడా గాయాలు మళ్లీ తిరగబెట్టడంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. బెంగళూరులో గతంలో ఎన్సీఏ పేరుతో పరిచితమైన ఈ సంస్థ పేరును ఎస్ఓఈ గా మార్చారు. ఇక పునరావాసం, చికిత్స తర్వాత కూడా మయాంక్ తోపాటు మరో స్పీడ్ స్టర్ ఉమ్రాన్ మాలిక్ కూడా గాయాలతో ఆటకు దూరం కావడం, అక్కడి నిపుణుల పనితీరును ప్రశ్నించేలా చేస్తోంది. ఇక మయాంక్ విషయానికొస్తే తను పూర్తిగా కోలుకోకముందే ఒత్తిడికి తలొగ్గి ఫిట్ నెస్ సర్టిఫికేట్ ఇచ్చారా..? అనే డౌటనుమానం వ్యక్తం అవుతుంది. ఏదేమైనా తన స్పీడ్ తో క్రికెట్ ప్రేమికులను పులకరించేలా చేసిన మయాంక్.. ఇలా గాయాలతో ఆటకు దూరం కావడం సగటు అభిమానులను కలవరపరుస్తోంది. ఏదేమైనా ఈ సీజన్ లోనైనా సత్తా చాటాలని భావించిన లక్నో యాజమాన్యానికి.. గాయం తిరగబెట్టడంతో మయాంక్ దూరం కావడం షాక్ గా మారింది. అతని స్థానంలో న్యూజిలాండ్ కు చెందిన విలియం ఓ రౌర్క్ ను రీప్లేస్మెంట్ గా తీసుకుంది. తను సత్తా చ్ఛాటాలని లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది.



# విరాట్ ఇంకో రెండేళ్లు ఆడతాడనుకున్నా

వన్డేల్లో ఆడాలని అనుకుంటున్నాడు
అలాగే ఇంకా ఫ్రాంచైజీ క్రికెట్ లోనూ ఆడతాడు
విరాట్ రిటైర్మెంట్‌పై రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడం తనను షాక్‌కు గురిచేసిందని మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. మరో 2- 3ఏళ్లు టెస్టు క్రికెట్‌లో కొనసాగే ఫిట్‌నెస్ అతడికి ఉందని శాస్త్రి అభిప్రాయపడ్డాడు. అయితే అతడు రిటైర్మెంట్ ప్రకటించే వారం ముందే విరాట్‌తో మాట్లాడినట్లు రవిశాస్త్రి చెప్పాడు. వాళ్లిద్దరి మధ్య జరిగిన చర్చ గురించి రవిశాస్త్రి తాజాగా షేర్ చేసుకున్నారు. 'విరాట్‌తో రిటైర్మెంట్ ప్రకటించే వారం ముందే అతడితో మాట్లాడాను. రెండు, మూడు ప్రశ్నలు అడిగాను. విరాట్ తన నిర్ణయం పట్ల చాలా క్లారిటీగా ఉన్నాడు. జట్టు కోసం తాను చేయాల్సింది అంతా చేశానని చెప్పాడు. తనలో ఎలాంటి విచారం, కన్ఫ్యూజన్ లేదు. క్లారిటీగా ఉన్నాడు. తన సమాధానం విన్నాక రిటైర్మెంట్ ఇచ్చేందుంకు 'ఇదే కరెక్ట్ టైమ్' అని నాకు కూడా అనిపించింది. ఇక వన్డేల్లో ఆడాలని అనుకుంటున్నాడు. అలాగే ఇంకా ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ ఆడతాడు' అని విరాట్‌తో జరిగిన సంభాషణ గురించి శాస్త్రి పేర్కొన్నాడు. 'విరాట్ ఇంకో రెండేళ్లు ఆడతాడనుకున్నా. కానీ, సడెన్‌గా రిటైర్మెంట్ అనౌన్స్ చేసి షాకిచ్చాడు. అయితే అతడు మానసికంగా అలసిపోయాడు. జట్టులో అందరికంటే శారీరకంగా ఫిట్‌గా ఉన్నా, మానసికంగా అలసిపోయాడు. సాధారణంగా ఓ ప్లేయర్ మ్యాచ్‌లో తన పని పూర్తి చేసి ప్రశాంతంగా ఉంటాడు. కానీ, విరాట్ అలా కాదు. బరిలోకి దిగితే అన్ని క్యాచ్‌లు పట్టాలి, పూర్తి స్థాయిలో బ్యాటింగ్ చేయాలి, అన్ని వికెట్లు తనే తీసుకోవాలి అన్నట్లు చురుగ్గా ఉంటాడు. ఆట తీవ్రత ఆ స్థాయిలో ఉంటే రెస్ట్ అనేకి కచ్చితంగా అవసరం. లేకపోతే మానసికంగా అలసిపోక తప్పదు' అని రవిశాస్త్రి అన్నాడు. కాగా, విరాట్ తన 14 ఏళ్ల టెస్టు కెరీర్‌కు ఇటీవల వీడ్కోలు పలికాడు. 2011లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన విరాట్ గతేడాది ఆసీస్‌పై చివరి మ్యాచ్ ఆడాడు. 123 టెస్టుల్లో 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఇప్పటికే టీ20 లకూ రిటైర్మెంట్ ఇచ్చేసిన కోహ్లీఇకపై కేవలం వన్డేల్లోనే కొనసాగనున్నాడు.




# షెఫాలీ వర్మ, ఆల్ రౌండర్ స్నేహ్ రాణాకు పొట్టి ఫార్మాట్ లో చోటు

## ఇంగ్లాండ్ తో వన్డే, టీ20 సిరీస్ కు భారత జట్ల ప్రకటన

వచ్చే నెలలో ఇంగ్లాండ్ లో పర్యటించబోయే భారత మహిళా జట్టును బీసీసీఐ సెలెక్షన్ కమిటీ తాజాగా ప్రకటించింది. జూన్ 28 నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటనలో ఐదు టీ20ల సిరీస్, జూలై 16 నుంచి మూడు వన్డేల సిరీస్ ప్రారంభమవుతుంది. ఇటీవల శ్రీలంకలో జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్ లో గెలిచి ఊపుమీదున్న భారత్.. ఈ పర్యటనలోనూ సత్తా చాటాలని తహతహలాడాలని భావిస్తోంది. సౌతాఫ్రికా, లంక పాల్గొన్న ఈ సిరీస్ లో ఫైనల్లో ఆసియా చాంపియన్ లంకను చిత్తు చేసి విజేతగా నిలిచింది. చాలా రోజుల తర్వాత విధ్వంసక ఓపెనర్ షెఫాలీ వర్మ, ఆల్ రౌండర్ స్నేహ్ రాణాకు పొట్టి ఫార్మాట్ లో చోటు దక్కింది. ఇక పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్లు క్రాంతి గౌడ్, సయోలీ సత్ఘరే, స్పిన్నర్లు శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయలకు తొలిసారిగా టీ20 జట్టులో చోటు దక్కింది. నాలుగు వారాలపాటు జరిగే ఈ టూర్ ను జూన్ 28న నాటింగ్ హామ్ లో జరిగే తొలి టీ20తో భారత్ ఆరంభిస్తుంది. ఆ తర్వాత వరుసగా జూలై 1 న బ్రిస్టల్ లో రెండో టీ20, నాలుగున ఓవల్ లో మూడో టీ20, 9న మాంచెస్టర్ లో నాలుగో టీ20, 12న బర్మింగ్ హాంలో ఐదో టీ20ని ఆడుతుంది. ఆ తర్వాత 16 జూలై నుంచి మొదలయ్యే వన్డే సిరీస్ లో తొలి మ్యాచ్ ను సౌతాంప్టన్ వేదికగా ఆడుతుంది. ఆ తర్వాత అదేనెల 19న క్రికెట్ మక్కా లార్డ్స్ లో రెండో వన్డే, 22న ఆఖరిదైన మూడో వన్డేను చెస్టర్ లీ స్ట్రీట్ లో ఆడుతుంది. ఈ రెండు ఫార్మాట్లకు కెప్టెన్ గా హర్మన్ ప్రీత్ కౌర్ వ్యవహరిస్తుండగా, ఆమెకు డిప్యూటీగా స్మృతి మంధాన బాధ్యతలు మోయనుంది.

ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ కు భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా (వికెట్ కీపర్), హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, నల్లపురెడ్డి శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ్, అమంజోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, సయాలీ సత్‌ఘరే.

ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ కు భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా (వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ్, అమన్‌జ్యోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్. సయాలీ సత్‌ఘరే.



## డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' కామిక్ బుక్ ఫైనల్ చాప్టర్ కాన్సెప్ట్ వీడియో విడుదల

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రమోషనల్ కార్యక్రమాలు ఉవ్వెత్తున కొనసాగుతున్నాయి. టీజర్‌లు, పాటలు సినిమాపై పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇప్పటికే యూఎస్‌లో విష్ణు మంచు స్టార్ట్ చేసిన కన్నప్ప ప్రమోషనల్ టూర్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక కన్నప్ప కథను అందరికీ తెలియాలనే ఉద్దేశంతో కామిక్ బుక్స్ రూపంలోకి విష్ణు మంచు తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. కామిక్ సిరీస్‌లోని మొదటి రెండు ఎపిసోడ్‌లకు అఖండ స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడో అధ్యాయాన్ని విడుదల చేశారు. ఈ చివరి ఎపిసోడ్ తిన్నడు భావోద్వేగ, ఆధ్యాత్మిక పరివర్తనను సూచిస్తుంది. అతను ఒకప్పుడు దైవత్వం ఆలోచనను తిరస్కరిస్తాడు.. కానీ చివరికి శివుని భక్తుడిగా మారుతాడు. కన్నప్పగా మారడానికి అతని అద్భుతమైన ప్రయాణాన్ని ఈ మూడో అధ్యాయం వివరిస్తుంది. భక్తి, ప్రేమ, త్యాగం, విధితో నిండిన ఈ కథ అందరినీ ఆకట్టుకుంటుంది.ఏఐ ద్వారా క్రియేట్ చేసిన ఈ విజువల్స్, వీడియో అందరినీ అబ్బుర పరిచేలా ఉంది. ఇంతకు మించి అనేలా సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని టీం చెబుతోంది. విజువల్ ఎఫెక్ట్స్‌లో జాప్యం వల్లే ఈ మూవీని జూన్ 27కి వ్యూహాత్మకంగా మార్చారు.

## బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వివి వినాయక్ లాంచ్ చేసిన యంగ్ హీరో దేవన్ కృష్ణ లీల తిరిగొచ్చిన కాలం సూపర్ నేచురల్ మిస్టీరియస్ టీజర్

యంగ్ ట్యాలెంటెడ్ దేవన్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ నేచురల్ లవ్ స్టోరీ 'కృష్ణ లీల'. 'తిరిగొచ్చిన కాలం'అనేది ట్యాగ్ లైన్. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్ గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్ పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ & మాటలు- అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమా టైటిల్ మోషన్ పోస్టర్ కి అద్భుతమైన స్పందన వచ్చింది.



తాజాగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వివి వినాయక్ ఈ సినిమా టీజర్ ని లాంచ్ చేశారు. 'ప్రేమించడం, ప్రేమించబడడం.. రెండు కర్మలే. ఈ ప్రేమని అనైతికంగా అనుభవించాలనుకున్నా, అవాయిడ్ చేయాలనుకున్న, అది మరింత కాంప్లికెటెడ్ అయి, ఎన్ని జన్మలైనా నీకు సరైన పాఠం నేర్పే వరకు వదలదు''అనే పవర్ ఫుల్ వాయిస్ తో మొదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది.టీజర్ లో దేవన్ క్యారెక్టర్ వేరియేషన్స్, డిఫరెంట్ టైం లైన్స్, మిస్టీరియస్ కథనం.. సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచాయి. నెవర్ బిఫోర్ లవ్ స్టోరీతో ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నారని టీజర్ చూస్తే అర్ధమౌతోంది.దర్శకుడిగా దేవన్ సరికొత్త పంథాలో ఈ ప్రేమ కథని ప్రెజెంట్ చేస్తున్నారని టీజర్ ప్రామిస్ చేస్తోంది. ధన్య బాలకృష్ణన్ తో పాటు వినోద్ కుమార్, యానిమల్ పృధ్వి, రవి కాలే కీలక పాత్రల్లో కనిపించారు. భీమ్స్ సిసిరోలియో బీజీఎం, సతీష్ ముత్యాల కెమరా వర్క్ టీజర్ ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళింది. ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్ గా వున్నాయి. మొత్తానికి ఈ టీజర్ సినిమాపై మంచి బజ్ ని క్రియేట్ చేసింది.

## మహేంద్రగిరి వారాహి సినిమా కోసం డబ్బింగ్ స్టార్ట్ చేసిన హీరో సుమంత్ !!!



రాజశ్యామల బ్యానర్‌పై సుమంత్ హీరోగా సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో మధు కాలిపు నిర్మాతగా తెరకెక్కుతున్న చిత్రం మహేంద్రగిరి వారాహి.
మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని దర్శకుడు సంతోష్ జాగర్లపూడి ఈ సినిమాను రూపొందిస్తున్నారు.
సుమంత్ , మీనాక్షి గోసామి, బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, రాజీవ్ కనకాల, కమల్ కామరాజు, సత్యసాయి శ్రీనివాస్, వంశీ చాగంటి, మంజు భార్గవి తదితరులు నటిస్తున్న ఈ సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు, ఈ సినిమాకు కథ మురళి.తాజాగా సుమంత్ తన పాత్రకు డబ్బింగ్ స్టార్ట్ చేశారు, తన కెరీర్ లో మహేంద్రగిరి వారాహి సినిమా ఒక మైలు రాయిగా నిలిచిపోయే సినిమా అవుతుందని, సుమంత్ పాత్ర అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా ఉంటుందని దర్శకుడు సంతోష్ జాగర్లపూడి అన్నారు. సోసియో ఫాంటసీ నేపథ్యంలో సూపర్ న్యాచురల్ కథతో వస్తోన్న మహేంద్ర గిరి వారాహి సినిమా కోసం ఒక విభిన్నమైన, సరికొత్త పాత్రను హీరో సుమంత్ కోసం దర్శకుడు సంతోష్ జాగర్లపూడి డిజైన్ చేశారని నిర్మాత మధు కాలిపు అన్నారు.

## అమెజాన్ ప్రైమ్‌లో అర్జున్ సన్నాఫ్ వైజయంతి

నటులు కల్యాణ్ రామ్, విజయశాంతి కలిసి నటించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో విడుదలైంది. తల్లి కొడుకుల అనుబంధం, యాక్షన్ ప్రధానంగా సాగిన ఈ సినిమాకు థియేటర్లలో మిశ్రమ స్పందన లభించింది. అయితే ఈ సినిమా ఇటీవల రెంటల్ విధానంలో ప్రముఖ ఓటీటీ- వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి వచ్చిన విషయం తెలిసిందే. రెంటల్ రావడంతో సినిమా చూద్దం అనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైంది. అయితే తాజాగా ఈ సినిమాను రెంటల్ నుంచి తొలగించి ఫ్రీగా అందుబాటులోకి తీసుకోచ్చారు. ప్రైమ్ చందదారులు ఈ సినిమాను ఉచితంగా చూడవచ్చు.
ఈ సినిమా కథ విషయానికి వస్తే..




వైజయంతి (విజయశాంతి) అనే నిజాయితీగల ఐపీఎస్ అధికారి చుట్టూ తిరుగుతుంది. ఆమెకు అర్జున్ (కళ్యాణ్ రామ్) అనే ఒకే ఒక్క కొడుకు ఉంటాడు. అర్జున్‌ను ఎలాగైనా ఐపీఎస్ అధికారిగా చూడాలనేది వైజయంతి కల. దాని కోసం ఆమె అతన్ని ఐపీఎస్ చదివించి శిక్షణ కోసం ఢిల్లీకి పంపుతుంది. ఏడాది శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి రావాల్సిన అర్జున్, వెళ్లిన ఐదో రోజే తిరిగి వస్తాడు. అందుకు కారణం అతని తండ్రి మరణం. నావికాదళ అధికారి అయిన అతని తండ్రి సముద్రంలో జరిగిన ప్రమాదంలో మరణించాడని పోలీసులు చెబుతారు. అయితే నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు, అది ఒక హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్, తన తండ్రిని చంపిన వారిపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ వైజయంతి అతన్ని వారించి, చట్ట ప్రకారం దోషులకు శిక్ష పడేలా చూస్తానని చెబుతుంది.
అంతేకాకుండా, అర్జున్‌ను ఐపీఎస్ పూర్తి చేయమని చెప్పి మళ్లీ శిక్షణకు పంపిస్తుంది. ఒక సంవత్సరం తర్వాత అర్జున్ శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి వస్తాడు. అదే రోజు అతని తండ్రి కేసు యొక్క తీర్పు వెలువడుతుంది. అర్జున్ తండ్రిది హత్య కాదని, అది ప్రమాదవశాత్తు జరిగిందని కోర్టు తీర్పు ఇస్తుంది. హంతకులు కోర్టు నుండి బయటకు వస్తూనే వైజయంతిని అవమానకరంగా మాట్లాడుతారు. అన్యాయం ముందు చట్టం మరియు న్యాయం ఓడిపోవడం అర్జున్ కళ్లారా చూస్తాడు. తన కళ్ల ముందే తల్లిని అవమానిస్తుంటే అతను తట్టు-కోలేకపోతాడు. అతని కోపం కట్టలు తెంచుకుంటుంది. కోర్టు ఎదురుగానే ఒక హంతకుడిని కొట్టి చంపేస్తాడు. అంతేకాదు, తన తండ్రి హత్యకు కారణమైన ముఠాలోని 41 మందిని నరికి చంపుతాడు. ఐపీఎస్ కావాల్సిన కొడుకు తన కళ్ల ముందే హంతకుడిగా మారడం చూసిన వైజయంతి దిగ్భ్రాంతికి గురవుతుంది. గూండాగా మారిన కొడుకుతోనే యుద్ధానికి సిద్ధమవుతుంది. మరి విధి వేరు చేసిన ఈ తల్లి కొడుకులు మళ్లీ ఎలా కలిశారు? ఐపీఎస్ అవ్వాల్సిన అర్జున్ గూండాగా మారి ఏమి సాధించాడన్నది మిగతా కథ.



## జూన్ 12న థియేటర్లలో అడుగు పెట్టనున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు'

ఈ సంవత్సరం విడుదల కానున్న భారీ భారతీయ చిత్రాలలో 'హరి హర వీరమల్లు' ఒకటి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. సినీ అభిమానులంతా ఈ చిత్రం కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, రెండు పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న మూడవ గీతాన్ని ట్రైలర్‌తో పాటు ఆవిష్కరించడానికి చిత్ర బృందం సిద్ధమవుతోంది. ట్రైలర్ విడుదలతో అంచనాలు నూతన శిఖరాలకు చేరుకుంటాయని చిత్ర యూనిట్ నమ్మకంగా ఉంది.

అత్యద్భుత స్థాయిలో రూపొందించబడుతోన్న 'హరి హర వీరమల్లు' చిత్రం తుదిదశకు చేరుకుంది. నిర్మాణాంతర కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయి. వీఎఫ్ఎక్స్, సౌండ్ డిజైన్, డబ్బింగ్ పనులతో మెరుపు వేగంతో తుది మెరుగులు దిద్దుకుంటోంది.

ఆలస్యాల మధ్య పగ్గాలు చేపట్టిన దర్శకుడు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, కొద్ది నెలలుగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ప్రతి విభాగాన్ని పర్యవేక్షిస్తూ, వెండితెరపై మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతిని ప్రేక్షకులకు అందించడానికి కృషి చేస్తున్నారు.

ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. చిత్ర బృందం ఎక్కడా రాజీ పడకుండా, ప్రపంచం మెచ్చే గొప్ప చిత్రంగా మలచడానికి కృషి చేస్తోంది. చారిత్రాత్మక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రంలో పలువురు ప్రముఖ నటీనటులు భాగమయ్యారు. మొఘల్ చక్రవర్తిగా బాబీ డియోల్ నటిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న హరి హర వీరమల్లు చిత్రం, జూన్ 12న బాక్సాఫీస్ దగ్గర గర్జించనుంది.ప్రపంచవ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో భారీ ఎత్తున విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమా.. ప్రేక్షకుల హృదయాలను, బాక్సాఫీస్‌ను గెలుచుకోవడానికి సిద్ధంగా ఉంది.

## ఎన్టీఆర్ నెగెటివ్ షేడ్‌లో వార్-2

### 20న టీఈజర్ విడుదలకు సన్నాహాలు

:బాలీవుడ్‌లో ఇదివరకు సంచలన విజయం అందుకున్న యాక్షన్ స్పై థ్రిల్లర్ 'వార్'కు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం 'వార్ 2'. 2019లో విడుదలైన మొదటి భాగంలో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ యాక్షన్ సీన్స్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. ఇప్పుడు ఈ సీక్వెల్‌కి మరింత క్రేజీగా రూపొందించడానికి పాన్ ఇండియా స్టార్ ఎన్టీఆర్ రంగంలోకి దిగాడు. ఇది ఎన్టీఆర్‌కి బాలీవుడ్‌లో తొలి చిత్రం కావడంతోనే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని 'బ్రహ్మాస్త్ర' వంటి విజువల్ వండర్‌ని తెరపైకి తీసుకొచ్చిన అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రానికి సరికొత్త మేకింగ్ కథాంశం ఉండబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర ఎలా ఉండబోతుందనేది అభిమానుల్లో పెద్ద క్యూరియాసిటీగా మారింది. కొన్ని లీకుల ప్రకారం, ఆయన నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని, అయితే అది పూర్తిగా విలన్ కాదని.. గ్రే షేడ్స్ కలిగిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని సమాచారం. కొత్త లుక్‌లో ఎన్టీఆర్ స్క్రీన్‌పై ఎలా కనిపిస్తాడన్నదే ఇప్పుడు ప్రధాన చర్చాంశం. ఇక ఈ సినిమాకు సంబంధించి టీజర్ విషయానికి వస్తే.. ఎన్టీఆర్ పుట్టినరోజు మే 20 సందర్భంగా చిత్ర యూనిట్ రిలీజ్ చేయాలనే ప్లాన్‌లో ఉంది.




## రామాయణంలో మండోదరిగా కాజల్ ?

టాలీవుడ్, బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే చాలా రోజుల తర్వాత సత్యభామ అంటూ ఇటీ-వల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకుంది. అయితే ఈ భామ తాజాగా మరో బంఫరాఫర్ కొట్టినట్లు- తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం రామాయణలో కాజల్ ఛాన్స్ కొట్టేసినట్లు- తెలుస్తుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కాజల్ రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనున్నారు. నితీష్ తివారి 'రామాయణ' ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి నటీనటుల ఎంపికపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఖరారయ్యారు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ అగర్వాల్‌ను ఎంపిక చేసినట్లు- వార్తలు వస్తున్నాయి. కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. ఆమె నటనకు మంచి గుర్తింపు ఉంది. 'మగధీర', 'డార్లింగ్', 'బృందావనం' వంటి తెలుగు చిత్రాలతో పాటు-, 'సింగం', 'స్పెషల్ 26' వంటి హిందీ చిత్రాల్లోనూ ఆమె తన ప్రతిభను చాటు-కున్నారు. ఇప్పుడు 'రామాయణం' వంటి ప్రతిష్టాత్మక చిత్రంలో మండోదరి వంటి బలమైన పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తారో చూడాలి. మండోదరి పాత్ర రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. రావణుడి పట్టపురాణిగా ఆమె రావణుడికి మంచి సలహాలు ఇస్తూ, ధర్మం వైపు నిలబడే ప్రయత్నం చేస్తుంది. తన భర్త తప్పులను ఎత్తిచూపుతూ, సీతను తిరిగి రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కాబట్టి, ఈ పాత్రకు కాజల్ వంటి అనుభవం ఉన్న నటి అయితే మరింత న్యాయం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లు- సమాచారం. అయితే, ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, కాజల్ అగర్వాల్ కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుంది



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756